


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 16-10-2026 పేజీలు : 16


## ఏఆర్ ఎస్సై గోపి మృతి..

**- సిరిసిల్ల 17వ బెటాలియన్‌లో ఏఆర్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న గోపి అనారోగ్యంతో కన్నుమూసారు.**



మహబూబాబాద్ జిల్లా: కురవి మండలం కొత్తూరు(సి) గుజిలి తండాకు చెందిన ఆయన.. 2013లో కానిస్టేబుల్‌గా చేరి, హెడ్ కానిస్టేబుల్, అనంతరం ఏఆర్ఎస్ఐ గా పదోన్నతి పొందారు. విఐపి, ఎన్నికల విధుల్లో విశేష సేవలందించారు. విధి నిర్వహణలో ప్రతిభకు 14 రివార్డులు అందుకున్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు!

దౌల్తాబాద్,అక్టోబర్ 15(విజన్ ఆంధ్ర): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని దౌల్తాబాద్ ఎస్సై గంగాధర అరుణ్‌కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పరీక్షలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్సై పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన తర్వాత వాహనాలకు దూరంగా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# 100 దేశాల్లో ఎల్ నినో ఈ సమస్య ఉంది

**- కాంగ్రెస్ వల్లనే కరవు వచ్చిందని బీఆర్ఎస్ అనడం వాళ్ల పైశాచిక ఆనందానికి ఇది నిదర్శనం..**

**- ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్తాన్ రాష్ట్రాలతో పాటు బ్రిటన్, జపాన్ లాంటి దేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఉందా..? - అక్కడ ఎలా ఏ సమస్య ఉంది?**

**- చంద్రబాబు ముందు మోకరిల్లి సంతకం పెట్టింది మీరు..**

**- రోజమ్మ రాగి సంకటి పెడితే రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పింది మీరు..**

14 పేజీలో...

పాలమూరు-రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, డిండి, సీతారామసాగర్‌ను ఎందుకు పూర్తి చేయలేదు..

సాగునీటి ప్రాజెక్టులపైన ఒక లక్షా 80 వేల కోట్లు ఖర్చు చేశారు. 40 వేల కోట్లు బకాయిలు పెట్టిపోయారు.. పాలమూరు-రంగారెడ్డి పంపులు ఆన్ చేస్తే దానిపైన కూడా కడుపుమంట, కళ్లు.. కృష్ణా నీటిని శాశ్వతంగా చంద్రబాబుకు, జగన్‌కు తాకట్టు పెట్టారు.. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా అంత నష్టం జరగలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగింది..




## ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే..

◆ సమస్యల పరిష్కారానికి భరోసా!

◆ దండమూడి కాలనీలోని నివాస కార్యాలయంలో ప్రజలతో మమేకం

◆ సమస్యలపై వినతుల స్వీకరణ.. శుభకార్యాలకు ఆహ్వాన పత్రికల అందజేత

2 పేజీలో...

# మండుతున్న ఎండలు ఎండుతున్న పంటలు

నర్సాపూర్, అక్టోబర్ 15:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) రాష్ట్రంలో ఎలినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొని వేసిన వరి పంటలు ఎండిపోతుండగా, మరో పక్క విద్యుత్ కోతలు రైతును కుదేలును చేస్తున్నాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో వేసిన వరి పంటలు పొట్టదశ కు వచ్చిన నేపథ్యంలో నీటి అవరం ఎక్కువగా ఉ ంటుంది. ఈ నేపథ్యంలో నే ఒక పక్క భానుడి భగ భగలు రైతుపై పెను భారం వోపుతుంది. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయంలో ఎండలు మండి పోతుండటం తో పంటలు ఎండిపోతున్నాయి. దాంతో రైతన్న పరిస్థితి పూర్తిగా అధ్వనంగా తయారైంది. రోజు రోజుకు ఎండలు మండిపోతుండగా, విద్యుత్ కోతలు సైతం



ఎక్కువయ్యాయి. వర్షాభావ పరిస్థితి వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లాల్లో నీరు తగ్గింది. దాంతో పాటు విద్యుత్ కోతలు రైతును పట్టిపీడిస్తున్నాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు మునిగి అప్పుల ఊబిలో కురుకుపోనున్నారు. విద్యుత్ సరఫరా ను నిరంతరాయంగా 12 గంటల పాటు అందించి పంటలు ఎండిపోకుండా చూడాలని రైతులు రోడ్లు ఎక్కి ధర్నాలు, రస్తా రోకోలు చెప్పాడుతున్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసి పంటలు కాపాడాలని కోరుతున్నారు.



## గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- నియోజకవర్గ పరిధిలోని అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 15 హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల అధికారులతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రోజున సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు, అర్హులైన దివ్యాంగులు,

2 పేజీలో...

## గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

వృద్ధులకు సహాయక పరికరాలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద బతుకమ్మ ఘాట్ల వద్ద శుభ్రత,మట్టి పనులు, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో డప్పు చాటింపుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన దివ్యాంగులు వృద్ధులకు అందించే సహాయ పరికరాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఒక్క అర్హుడు కూడా మిస్ కాకుండా ప్రతి ఒక్కరికి సహాయ పరికరాలు అందే అధికారులు బాధ్యత వహించాలని ఆదేశించారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు




### బాధితులకు సత్వర న్యాయం అందించాలి: ఎస్పీ

భైంసా : అక్టోబర్ 15 : (విజన్ ఆంధ్ర ) : భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది కౌన్సెలింగ్ నిర్వహించారు. గతంలో వచ్చిన పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై కూడా ఎస్పీ సమీక్షించారు.

## ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు లేదని నిరసన

### ఇద్దరు కుమారులతో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట తల్లి బైఠాయింపు

ఈమదేవరపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో తన పేరు లేదంటూ ముత్తారం గ్రామానికి చెందిన నద్దునూరి స్వరూప గురువారం తన ఇద్దరు కుమారులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల విడుదల చేసిన ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైనప్పటికీ జాబితాలో పేరు లేకపోవడంపై నిరసనకు దిగినట్లు తెలిపారు.



# ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

- అధిక దిగుబడుల కోసం సమతుల్య పోషకాల యాజమాన్యం అవసరం
- ఏరిస్ రీజినల్ మేనేజర్ రాజారెడ్డి




భీమదేవరపల్లి, అక్టోబర్ 15(విజన్ ఆంధ్ర): ములుకనూరు సహకార సంఘం హెడ్ ఆఫీస్‌లో గురువారం ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరిస్ రీజినల్ మేనేజర్ రాజారెడ్డి మాట్లాడుతూ.. ఆయిల్‌ఫామ్‌లో అధిక దిగుబడులు సాధించాలంటే ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రాథమిక, ద్వితీయ, సూక్ష్మ పోషకాలను సమతుల్యంగా అందించాలని సూచించారు.

ఆయిల్‌ఫామ్‌లో బోరాన్, మెగ్నీషియం, పొటాషియం పోషకాల లోపాలను నివారించేందుకు తమ కంపెనీకి చెందిన మ్యాగ్ మిక్స్, న్యూట్రిఫాస్, ఏరిఫొటాష్ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా పోషక లోపాలను నియంత్రించవచ్చని వివరించారు. అలాగే నీటి యాజమాన్యం, కీటకాలు, తెగుళ్ల నివారణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, జనరల్ మేనేజర్ మారుపాటి రాంరెడ్డి, ఏరిస్ కంపెనీ సిబ్బంది శ్రీనివాస్, వినయ్, పున్నం, మునేందర్, రమేష్, వెంకన్నతో పాటు సంఘ వ్యవసాయ అధికారులు ఎస్. శ్రీనివాస్, బి. స్వామిరావు, ఎం. అచ్యుతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే..

- సమస్యల పరిష్కారానికి భరోసా!
- దండమూడి కాలనీలోని నివాస కార్యాలయంలో ప్రజలతో మమేకం
- సమస్యలపై వినతుల స్వీకరణ.. శుభకార్యాలకు ఆహ్వాన పత్రికల అందజేత

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్ కేపీ వివేకానంద్ తన ప్రజాసేవను కొనసాగిస్తున్నారు. దండమూడి కాలనీలోని తన నివాస కార్యాలయానికి ప్రతిరోజూ వచ్చే స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు, విజ్ఞప్తులను స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుంటూ, వారి విజ్ఞప్తులను సావధానంగా వింటున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా చొరవ చూపుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఇబ్బందులను తెలుసుకోవడం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మరోవైపు స్థానికులు తమ ఇళ్లలో నిర్వహించే శుభకార్యాలు, కుటుంబ వేడుకలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యేకు అందజేస్తున్నారు. వాటిని స్వీకరిస్తున్న ఆయన స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి



కుటుంబ యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. ప్రజలతో నిరంతర సంబంధాలను కొనసాగిస్తూ, వారి సుఖదుఃఖాల్లో భాగస్వాములవుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండటమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అనే రీతిలో ఎమ్మెల్యే వివేకానంద్ వ్యవహరిస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకునే ఈ విధానం స్థానికులతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తోంది.

# సింగరేణి బొగ్గు బావుల్లో దుర్గామాత నవరాత్రి పూజలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి అక్టోబర్ 15 ( విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి వన్ ఇంక్లైన్, సిక్స్ ఇంక్లైన్ బొగ్గు బావుల్లో దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో దుర్గామాతను దర్శించుకుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి,ఆధ్యాత్మికతకు ప్రతీకలని,దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అమ్మవారి కృపతో భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి బొగ్గు బావుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కష్టానికి తగిన గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా,సురక్షితంగా ఉండాలని,



సింగరేణి ప్రాంతంలో సుఖశాంతులు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు, సింగరేణి కార్మికులకు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లిలో లలితాదేవికి విశేష పూజలు

### - ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన, కుమారి పూజ

కుకునూరుపల్లి, అక్టోబర్ 15,విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో లలిత త్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన, కుమారి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 80మంది మహిళలు కుంకుమార్చనలో, 25బాలికలు కుమారి పూజలో పాల్గొన్నారు. అనంతరం సుమారు 500మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, మహిళలు, యూత్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తిప్పారం గ్రామ పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం..



కుకునూరుపల్లి, అక్టోబర్ 15,విజన్ ఆంధ్ర : గ్రామానికి విశేష సేవలందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రామ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ తబ్రేజ్ కృతజ్ఞతాభావంతో గురువారం తిప్పారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్మికులను శాలువాతో సత్కరించి, నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు. గ్రామ పరిశుభ్రతతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈసాల నవీన్, సయ్యద్ సాబీర్ తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ ఉత్సవాలు ప్రతీక

### - గిరిజన సోదర సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

భూపాలపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ) పట్టణం లో 19 వ వార్డుతో పాటు కుందూరు పల్లిలో రూరల్ మండలంలోని కమలాపూర్ గ్రామాల్లో గిరిజన సోదర సోదరీమణులు సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న తీజ్ ఉత్సవాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలకు తీజ్ పండుగ ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు. గిరిజన సోదర సోదరీమణులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కుందూరు పల్లిలో రూ. 10 లక్షలతో నిధులు గిరిజన సోదరుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం కోసం నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దేవాలయ నిర్మాణానికి అవసరమైతే మరిన్ని నిధులు కూడా



ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి, వారి సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

భూపాలపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ) గోరి కొత్తపల్లి మండలం చెన్నపూర్ గ్రామంలోని 263వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తును పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్లు, కొత్త ఓటరు నమోదులు, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులకు సంబంధించి అందిన దరఖాస్తుల వివరాలను బూత్ స్థాయి అధికారిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలని సూచించారు. 16వ తేదీ శుక్రవారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో నమోదు కొరకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ ఓటరు కార్డులో పేరు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవడంతో పాటు, అవసరమైన మార్పులు, చేర్పుల కోసం సంబంధిత ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ హేమ, సర్పంచ్ భిక్షపతి, బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణా పనులను వేగవంతం చేయాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : జిల్లాలో వి.బి.జి. రామ్ జీ పథకం కింద చేపడుతున్న వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వ్యవసాయ కుంటలు, భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలు తదితర పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. అలాగే, గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అన్ని మండలాల ఎం.పి.డి ఓ లు, ఏ.పి.ఓ లు, ఇతర సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వి.బి.జి. రామ్ జీ పథకం పనుల పురోగతి, గ్రామాల్లో తాగునీటి వనరుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వి.బి.జి. రామ్ జీ పథకం కింద వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలకు సంబంధించి మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిలో జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి ఎం.పి.డి ఓ తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను క్రమం తప్పకుండా సందర్శించి, పనుల స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. పనులు ప్రారంభించిన, పూర్తిచేసిన వివరాలతో పాటు ఫోటోలను ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును పర్యవేక్షించి, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తూ, ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంజూరైన ఇళ్లలో గ్రౌండింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించని ప్రాంతాల్లో సంబంధిత అధికారులు లబ్ధిదారులు, గ్రామస్థాయి కమిటీలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రతి మండలం నిర్దేశిత గడువులోగా పురోగతిని గణనీయంగా పెంచాలని ఆదేశించారు.

**తాగునీటి సమస్యల పరిష్కారానికి ముందస్తు ప్రణాళికలు**

వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బోర్లు, చేతిపంపులు, నీటి ట్యాంకులు, పైప్‌లైన్లు తదితర తాగునీటి వనరులను గుర్తించి, వాటి వివరాలను రాతపూర్వకంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా వనరుల నీటి లభ్యత, ఎంతకాలం నీటిని అందించగలవు, మరమ్మతులు అవసరమా అనే అంశాలను కూడా అంచనా వేయాలన్నారు.

స్థానికంగా నీటి వనరులు లేని ఆవాసాలను గుర్తించి, వాటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ముందుగానే ట్యాంకర్లను గుర్తించి, రవాణా ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఒకే ట్యాంకర్‌తో పలు ఆవాసాలకు నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితుల్లో, జనాభాకు అనుగుణంగా నీటిని నిల్వ చేసుకునేందుకు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ ఆర్. డబ్ల్యు. ఎస్ అధికారులకు సూచించారు.

గ్రామ పంచాయతీల నిర్వహణ నిధులను ప్రాధాన్యత ఆధారంగా వినియోగించి, దెబ్బతిన్న పైప్‌లైన్లు, పంపులు, బోర్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బోర్లలో నీటి లభ్యత పెంచేందుకు అవసరమైన చోట ఫ్లషింగ్ పనులు చేపట్టాలని సూచించారు. తాగునీటి సరఫరాకు అత్యంత కీలకమైన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ప్రతి ఎం.పి.డి.ఓ తమ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన తాగునీటి వనరులు, నీటి కొరత ఉన్న ఆవాసాలు, అవసరమైన మరమ్మతులు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, నీటి నిల్వ ఏర్పాట్ల వివరాలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ ప్రణాళికలను సిద్ధంగా ఉంచి, అవసరమైనప్పుడు వాటి ఆధారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటున్నందున, అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగించాలని సూచించారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జెడ్. పి. సి.ఈ.ఓ,ఇంచార్జి డి. పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్. డి.ఓ నరసింహులు, గృహనిర్మాణ పి.డి ఉపేందర్ రెడ్డి, ఆర్. డబ్ల్యు. ఎస్ ఇంజనీర్లు, ఎం. పి. డి. ఓ లు, ఏ.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మానగర్ ఫేజ్-2లో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు!

- అమ్మవారి సేవలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది
- భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ఉత్సవాలు
- మల్లారెడ్డి, దుర్గారెడ్డి, కేవీఎన్ చారి, పుట్ట భూలక్ష్మణ్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15(విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2 రింగ్‌రోడ్డులో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటూ పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని మల్లారెడ్డి, దుర్గారెడ్డి, కేవీఎన్ చారి, పుట్ట భూలక్ష్మణ్ తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ, భక్తితో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

# 34వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం: దావ స్వాతి

బెల్లంపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ) : బెల్లంపల్లి పట్టణంలోని 34వ వార్డు హనుమాన్ బస్తీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ కొక్కుల రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని భరోసా ఇచ్చారు. రేషన్ కార్డుల పంపిణీతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



27వ వార్డు కౌన్సిలర్ బేతి శ్రావణ్‌కుమార్, 26వ వార్డు కౌన్సిలర్ ఇప్ప కుమారస్వామి, నాయకులు బండి ప్రభాకర్ యాదవ్, కంకటి శ్రీనివాస్, పీక లక్ష్మణ్, రేషన్ డీలర్ అంబాల ఓదెలుతో పాటు స్థానికులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజాన్ బాధితులను పరామర్శించిన ఎంపీ రఘునందన్ రావు



నర్సాపూర్, అక్టోబర్ 15:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) నర్సాపూర్ లోని ఓ రెస్టారెంట్ లో ఫుడ్ పాయిజాన్ అయి పలువురు చికిత్స పొందుతున్న వారిని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గురువారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ పాయిజాన్ కు గురై మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా చికిత్స పొందుతున్న పలువురిని ప్రభుత్వాసుపత్రిలో కలిసి దైర్యం చెప్పారు. వారికీ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అయన వెంట జిల్లా బీజేపీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, కవిత తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం

- రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి
- సింగరేణి బకాయిలు చెల్లించి బొగ్గు ఉత్పత్తిని పెంచాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.

భూపాలపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ ముందుచూపు లేని నిర్ణయాలు,విద్యుత్ ఉత్పత్తి మరియు సరఫరా వ్యవస్థపై సరైన ప్రణాళిక లేకపోవడమే ప్రధాన కారణాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టిబిజికెఎస్ నాయకులు తదితరులు...ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.

విద్యుత్ కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంట పొలాలు ఎండిపోతున్నాయని, మోటార్లు తిరగకపోవడం తో సాగునీటి సరఫరా నిలిచిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి తగ్గడానికి ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు కారణమయ్యాయనే అంశాన్ని ప్రభుత్వం సమీక్షించాలని కోరారు.

జెన్‌కో, ట్రాన్స్‌కో, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, సింగరేణి మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సింగరేణి బొగ్గు ఉత్పత్తి తగ్గడం, ఓవర్‌బర్డెన్ (ఓబీ) టెండర్లలో రాజకీయ జోక్యం, అవినీతి ఆరోపణలు వంటి అంశాలు బొగ్గు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బొగ్గు సరఫరా సక్రమంగా లేకపోతే థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గుతుందని, దాని ప్రభావం రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై పడుతుందని తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.

గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అందించిందని, అప్పట్లో విద్యుత్ సరఫరా విషయంలో రైతులు



ఇంతటి ఇబ్బందులు ఎదుర్కోలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం మోటార్లు పనిచేయకపోవడం, ఫ్యూజులు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం వంటి సమస్యలతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని, బోర్లు, బావులు, వాగులు, వంకల నుంచి లభించే నీటిని ఉపయోగించుకునే సమయంలోనూ విద్యుత్ సరఫరా సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరి పంటలు కీలక దశలో ఉన్నందున మరో 15 రోజుల నుంచి నెల రోజుల వ్యవధి ఎంతో ముఖ్యమని, ఈ సమయంలో విద్యుత్ అంతరాయాలు కొనసాగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అధికారులను సస్పెండ్ చేయడం, వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని ఆయన అన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి సరిపడా విద్యుత్ ఉత్పత్తి కావాలి, అవసరమైన బొగ్గు సరఫరా జరగాలి, ముందస్తు ప్రణాళికతో విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు.రాష్ట్రంలో గత మూడు, నాలుగు సంవత్సరాల విద్యుత్ వినియోగాన్ని ప్రస్తుత అవసరాలతో పోల్చి విశ్లేషించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. థర్మల్ విద్యుత్, సౌర విద్యుత్ ద్వారా ఎంత ఉత్పత్తి అవుతోంది? ఇతర వనరుల నుంచి ఎంత విద్యుత్ అందుతోంది? రాష్ట్రంలో విద్యుత్ లోటు ఎంత ఉంది? ఆ లోటును ఏ విధంగా భర్తీ చేయాలి? అనే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని డిమాండ్ చేశారు.విద్యుత్ కొరత ఏర్పడే అవకాశాలపై ముందుగానే అంచనా వేసి, అవసరమైతే విద్యుత్ మిగులు ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. గతంలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న సమయంలో యూనిట్‌కు రూ.12 నుంచి రూ.13 చెల్లించి అయినా విద్యుత్ కొనుగోలు చేసి రైతులకు సరఫరా చేసిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం కూడా రైతుల పంటలను కాపాడేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం కూడా విద్యుత్ రంగంలో తలెత్తే సమస్యలపై రాష్ట్రాన్ని హెచ్చరించిందని ఆయన పేర్కొంటూ, ఈ అంశంపై ప్రభుత్వం సమగ్రంగా స్పందించి, విద్యుత్ సంక్షోభాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భూపాలపల్లి ప్రాంతంలోని చెల్పూర్ జెన్‌కో విద్యుత్ కేంద్రం సహా రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తి సామర్థ్యానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి జరగడం లేదని గండ్ర వెంకట రమణా రెడ్డి ఆరోపించారు. చెల్పూర్ విద్యుత్ కేంద్రంలో సుమారు 1,100 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ, ఈ సమయంల్లో కేవలం 400 నుంచి 600 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి బొగ్గు కొరత కూడా కారణమని సంబంధిత వర్గాలు చెబుతున్నాయని తెలిపారు.థర్మల్ విద్యుత్ ఉత్పత్తి నిరంతరంగా కొనసాగాలంటే తగినంత బొగ్గు నిల్వలు, సరఫరా కోసం అవసరమైన ఆర్థిక వనరులు అందుబాటులో ఉండాలని అన్నారు. సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించి, బొగ్గు ఉత్పత్తిని పెంచి, విద్యుత్ కేంద్రాలకు నిరంతర సరఫరా జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని దేవాదుల ఎత్తిపోతల పథకానికి అవసరమైన విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో అనేక మోటార్లు పనిచేయడం లేదని, నీటి పంపింగ్‌కు ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల సాగునీటితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల తాగునీటి అవసరాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్‌ను పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. అవసరమైతే ఇతర రంగాల్లో విద్యుత్ వినియోగాన్ని సమీక్షించి, వ్యవసాయ అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల పంటలను కాపాడటం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే, వారి పక్షాన మరోసారి ఉద్యమానికి దిగుతామని, అవసరమైతే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ప్రజలు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన స్పష్టం చేశారు.

# అమ్మవారి ప్రత్యేక అలంకరణ



కొత్తకొండ ఆలయంలో లలితా మహాత్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం భద్రకాళి శరన్నవరాత్రుల ఐదో రోజు ప్రత్యేక అలంకరణ భీమదేవరపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో భద్రకాళి శరన్నవరాత్రుల సందర్భంగా ఐదో రోజు అమ్మవారిని లలితా మహాత్రిపుర సుందరి దేవి అలంకారంలో అలంకరించారు.

# రాంనగర్‌లో ఘనంగా చండీ హోమం

## –పాల్గొన్న మేయర్ దంపతులు



నస్పూర్(మంచిర్యాల),అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ రాంనగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన చండీ హోమంలో కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, సతీమణి దర్ని సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు పూర్ణాహుతిలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజలకు నిరంతరం సేవ చేసే శక్తిని ప్రసాదించాలని, మంచిర్యాల నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని జగన్మాతను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, భవానీ యూత్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బతుకమ్మ రోజున అక్రమంగా విద్యుత్ వాడినందుకు కాంట్రాక్టర్‌కి నోటీసులు

## - 200ఫ్లడ్ లైట్లు విద్యుత్ అక్రమంగా వాడినందుకు 20వేల రూపాయల జరిమానా



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీలో జరిగిన చిన్న బతుకమ్మ పండుగ రోజున మున్సిపల్ బతుకమ్మ టెండర్ కాంట్రాక్టర్ 200 ఫ్లడ్ లైట్లు అక్రమంగా ఏర్పాటు విద్యుత్ వైర్లుకు తలిగేసిన ఆరోపణలపై హుస్నాబాద్ విద్యుత్ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా సదర్ కాంట్రాక్టర్ మరియు సబ్ కాంట్రాక్టర్ కి 20వేల రూపాయలు కట్టాలని హుస్నాబాద్ పట్టణ కరెంటు ఏఈ ఆధ్వర్యంలో మున్సిపల్ ఏఈకి నోటీసు పంపడం జరిగిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఇట్టి కేసుకు సంబంధించి ఫ్లడ్లైట్లను కరెంటు ఆఫీస్ కు తరలిస్తే కొందరు బడా నాయకులు హుస్నాబాద్ విద్యుత్ శాఖ డిఈకి ఫోన్ చేసి విద్యుత్ అధికారులు తీసుకు వెళ్లిన ఫ్లడ్ లైట్లను తిరిగి ఇప్పించారని ఆరోపించారు. కేసు నమోదు చేసే క్రమంలో తప్పకుండా విద్యుత్ శాఖ పరిధిలో లైట్లు ఆధీనంలో ఉండాలన్నారు. పేదవాళ్ళ ఇంట్లో కరెంటు కొరకు విద్యుత్ వైర్లకు తగిలేస్తే ఒకరోజు కరెంటు బిల్లు ఆలస్యం అయిన విద్యుత్ కట్ చేసే అధికారులు ఒక లక్ష రూపాయలు నష్టం వచ్చే విధంగా విద్యుత్ చోరీ చేసిన వారిపై ఎవరి అండదండలతో కేసులు నమోదు చేయడంలేదని బిఎస్పీ పార్టీ తరుపున ప్రశ్నించారు. చోరీకి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసి విద్యుత్ శాఖ పారదర్శకంగా ఉండాలని బిఎస్పి పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వేల్పుల రాజు, మొగిలి పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పాలపిట్టను పట్టుకోవడం, బంధించడం చట్టరీత్యా నేరం

## - నేరం రుజువైతే 3 సంవత్సరాల జైలు శిక్ష

## - ఎఫ్ డిఓ రామ్మోహన్




జన్నారం, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) : పాలపిట్ట ను పట్టుకున్న, బంధించిన చట్ట రీత్యా నేరమని నేరం రుజు వైతే 3 సంవత్సరాల జైలుశిక్ష లేదా

లక్ష రూపాయల జరిమానా వుంటుందని జన్నారం అటవీ డివిజనల్ అ ధికారి రామ్మోహన్ అన్నారు. గురువారం రోజున ఆయన మండలకేంద్రంలోని ఎఫ్ డి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ దసరా పండగ సందర్భంగా శుభసూచికంగా పరిగణించి వీక్షించే పాలపిట్ట జనాభా క్షిణించిందని తెలిపారు. వ్యవ సాయానికి హాని చేసే ఎన్నో కీటకాలను తినేసే పా లపిట్టలను రైతునేస్తంగా అభివర్ణిస్తారని వ్యవసా య రంగంలో పురుగుల మందులను వినియోగిం చడం మూలంగా పాలపిట్టల ప్రధాన ఆహారమైన పురుగులు, కీటకాలు తగ్గిపోయి పాలపిట్ట జనాభా క్షిణిస్తుందని తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 పాలపిట్టకు రక్షణ కల్పించిందని పాలపిట్ట ను పట్టుకోవడం, బంధించడం,ప్రదర్శించడం చ ట్టం ప్రకారం నేరమని నేరం రుజువైతే 3 సంవత్స రాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమాన లే ద రెండు కలిపి విధించవచ్చని తెలిపారు.

# ఎన్నికల వ్యవస్థపై కేంద్రం పెత్తనమేంటి?

## - నిరసనల అణచివేతను ఆపాలి

## - ఓటర్ల జాబితా నుంచి తొలగించిన వారిని తిరిగి చేర్చాలి.. ఓపీడీఆర్ డిమాండ్




బెల్లంపల్లి అక్టోబరు 15 విజన్ ఆంధ్ర ): ఎన్నికల వ్యవస్థను కేంద్ర ప్రభుత్వ ప్రభావం నుంచి పూర్తిగా స్వతంత్రంగా మార్చాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీఆర్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో జరుగుతున్న ఆందోళనలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్బంధ విధానాలను అమలు చేస్తోందని ఆరోపించింది. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది.

దేశంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థ పనితీరుపై నిరసనలు వ్యక్తమవుతున్నాయని, గత నాలుగైదు రోజులుగా ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు ఉధృతమయ్యాయని ఓపీడీఆర్ పేర్కొంది. నిరసనలను అడ్డుకునేందుకు పెద్ద సంఖ్యలో పోలీసు, అర్ధసైనిక బలగాలను మోహరించడం, ప్రదర్శనలకు అనుమతులు నిరాకరించడం కేంద్ర ప్రభుత్వ నిర్బంధ ధోరణికి నిదర్శనమని విమర్శించింది. దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై నిరసనలు తెలిపేందుకు వేదికగా ఉన్న జంతర్ మంతర్ వద్ద ఆందోళనలపై ఆంక్షలు విధించడాన్ని ఖండించింది.

ఓటర్ల తొలగింపుపై తీవ్ర ఆరోపణలు

ఎన్నికలకు ముందు చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను ఓపీడీఆర్ ప్రస్తావించింది. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో అధికార పార్టీకి అనుకూలంగా లేని ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయని తెలిపింది. ఈ పరిణామాలను ప్రతిపక్షాలు ఓట్ల దొంగతనంగా, ప్రజల ఓటు హక్కుపై దాడిగా పేర్కొంటున్నాయని వెల్లడించింది.

ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా, కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తోందని ఆందోళనకారులు ఆరోపిస్తున్నారని సంస్థ పేర్కొంది. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

ఆరు డిమాండ్లతో ప్రకటన

కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణతో సహా ఎన్నికల సంఘం చేపట్టిన సంబంధిత చర్యలను రద్దు చేయాలని ఓపీడీఆర్ డిమాండ్ చేసింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడాన్ని నిలిపివేయాలని కోరింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన వారిని తిరిగి చేర్చి, వివక్షకు తావులేకుండా పారదర్శకంగా జాబితా సవరణ చేపట్టాలని సూచించింది. ఆందోళనకారులపై నిర్బంధ చర్యలను నిలిపివేయడంతోపాటు వారిపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని, నిర్బంధించిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వ ప్రభావం నుంచి పూర్తిగా స్వతంత్రంగా పనిచేసే ఎన్నికల వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని పేర్కొంది. ఎన్నికల వ్యవస్థలో ప్రజాస్వామ్య సంస్కరణలు చేపట్టి ప్రజలందరికీ నిజమైన ప్రజాస్వామ్యాన్ని అందించాలని కోరింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ప్రజలపై నిర్బంధాన్ని ఎత్తివేసి, నిరసన తెలిపే హక్కుతో సహా ప్రజాస్వామ్య హక్కులకు హామీ ఇవ్వాలని స్పష్టం చేసింది.

ఈ మేరకు ఓపీడీఆర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి డి. విజయేందర్ రావు, ఉపాధ్యక్షుడు డా. ఎస్. జతిన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబాల మహేందర్ ప్రకటన విడుదల చేశారు.

# ముందు జాగ్రత్తలతోనే వ్యాధుల నిర్మూలన

**- మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, ముందు జాగ్రత్తలు పాటిస్తే క్యాన్సర్ తదితర వ్యాధులను నిర్మూలించొచ్చని తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు..**




మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, ముందు జాగ్రత్తలు పాటిస్తే క్యాన్సర్ తదితర వ్యాధులను నిర్మూలించొచ్చని తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు.. దండేపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం దండేపల్లి లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు క్యాన్సర్ వ్యాధి.. ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యాధి లక్షణాలను ముందే గుర్తించి జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.. ప్రతి మహిళ పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.. ఇళ్లలో ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ వినియోగాలను తగ్గించాలని సూచించారు.. కార్యక్రమంలో జిల్లా మహిళ సమైక్య అధ్యక్షురాలు అల్లంల అనిత, సీసీ తిరుపతి గౌడ్, సి ఎ అనంతలక్ష్మి, లైన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కొండు రామన్న, జోనల్ చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు బోలిశెట్టి రాజన్న, సభ్యులు కొండు జనార్ధన్, అన్నం సత్యనారాయణ, సుగుణాకర్, అలిశెట్టి లక్ష్మణ్, ముత్తినేని రమేష్, నర్సింగ్ పాల్గొన్నారు...

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

**- ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**- రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య సూచన**



బెల్లంపల్లి , అక్టోబర్ 15 విజన్ ఆంధ్ర : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఉండేలా చూడాలని, అనర్హుల వివరాలు జాబితాలో లేకుండా పారదర్శకంగా సవరణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య సూచించారు. గురువారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని 86, 87, 88, 89 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరాలను ఆయన సందర్శించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా అందిన దావాలు, అభ్యంతరాలపై విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ఓటర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి ఈఆర్ఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఓటరు జాబితా సమగ్ర సవరణలో రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. అర్హులైన ఓటర్ల వివరాలు జాబితాలో నమోదయ్యేలా, అనర్హుల పేర్లు కొనసాగకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, దావాలు, అభ్యంతరాల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంబంధిత ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ స్టార్ కిడ్ అవార్డు గ్రహీత, బాల మేధావి సాయి లోహిత్‌కు ఘన సన్మానం



ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): అపారమైన జ్ఞాపకశక్తితో అసాధారణ ప్రజ్ఞ కనబరుస్తున్న ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడకు చెందిన బాల మేధావి సాయి లోహిత్‌ను పలువురు సామాజిక కార్యకర్తలు, భీం ఆర్మీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. కేవలం నాలుగు సంవత్సరాల వయస్సు కలిగిన సాయి లోహిత్ ప్రపంచ దేశాల జాతీయ జెండాలు చూసి ఆ దేశాల పేర్లు చెప్పడంతో పాటు, కృత్రిమ మేధస్సు (ఏ ఐ), సౌర కుటుంబం, వివిధ భక్తి శ్లోకాలను ధారాళంగా చెప్పగలడన్నారు. ఈ బాలుడి ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రుల సహకారంతో పలు రికార్డులు సాధించాడని తెలిపారు. సాధించిన రికార్డులు, అవార్డుల వివరాలు:

2024: ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు

ఆగస్టు 25, 2026: నోబెల్ వరల్డ్ రికార్డు

అక్టోబర్ 5, 2026: హైదరాబాద్‌లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చేతుల మీదుగా 'ఇంటర్నేషనల్ స్టార్ కిడ్' అవార్డు అందుకున్నాడు.

పిన్న వయస్సులోనే జిల్లాకు ఎంతో కీర్తిని తీసుకువస్తున్న సాయి లోహిత్‌ను, అతని తండ్రి (విశ్రాంత ఆర్మీ ఉద్యోగి) రాజును భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్, సామాజిక కార్యకర్తలు రాంచందర్ మహాత్మే, కదం నరేష్ కుమార్, అబ్దుల్ అజీజ్ తదితరులు అభినందించారు. భవిష్యత్తులో ఈ బాలుడు మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 108 అత్యవసర సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- భీమదేవరపల్లి మండల ప్రజలకు 108 జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ సూచన**

భీమదేవరపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): మండల ప్రజలు 108 అత్యవసర అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా 108 మేనేజర్ మండ శ్రీనివాస్ సూచించారు. గురువారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన తనిఖీ చేసి, అందులోని వైద్య పరికరాలు, అత్యవసర మందులు, రికార్డులను పరిశీలించారు.

వర్షాకాలంలో విషపురుగుల కాట్లు, వివిధ వ్యాధులు, విద్యుత్ షాక్‌లు, రోడ్డు ప్రమాదాలు, గర్భిణులకు అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు 108కు కాల్ చేయాలని కోరారు. కాల్ అందిన వెంటనే అంబులెన్స్ 30 సెకన్లలో ప్రారంభించి, బాధితులకు సకాలంలో మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 756 మంది ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిని అభినందించారు.

నవజాత శిశువుల కోసం ప్రత్యేక అంబులెన్స్ హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో నవజాత శిశువుల కోసం ప్రత్యేక నియోనేటల్ అంబులెన్స్ అందుబాటులో ఉందని తెలిపారు. పుట్టిన వెంటనే శిశువులకు శ్వాస సంబంధిత సమస్యలు, ఫిట్స్, తక్కువ బరువుతో జన్మించడం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే 108కు కాల్ చేసి ప్రత్యేక శిశు అంబులెన్స్ కావాలని కోరాలని సూచించారు. ఈ అంబులెన్స్‌లో వెంటిలేటర్, ఇంక్యుబేటర్, సిరంజి పంపు, ఏఈడీ యంత్రం, సక్షన్ పరికరాలు వంటి ఆధునిక వైద్య సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. అవసరమైన శిశువులను వరంగల్ ఎంజీఎం లేదా హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి ఉచితంగా తరలించి వైద్య సేవలు అందించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మున్నీరు, 108 ఈఎంటీలు రేణికుంట్ల విద్యాసాగర్, మేకల రవి, తేజస్విని, పైలెట్లు సులుగురి కృష్ణంరాజు, కవ్వంపల్లి సంపత్, కొట్టె సునీల్ పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

బోథ్. అక్టోబర్ 15.విజన్ ఆంధ్ర ) : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను బోథ్ మండలం కౌట – బి గ్రామానికి చెందిన మల్లెపూల సునీల్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆదేశాల మేరకు ఈ చెక్కును అందించినట్లు వారు పేర్కొన్నారు . ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధిత కుటుంబానికి రూ,24.000 మంజూరు అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఇట్టేడి రాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సున్నపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఇట్టేడి రవి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిలకాడి రవి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెర్ల శ్రీనివాస్



బెల్లంపల్లి అక్టోబర్ 15 విజన్ ఆంధ్ర) : బీజేపీ ఓబీసీ మోర్చా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బెల్లంపల్లికి చెందిన మద్దెర్ల శ్రీనివాస్‌ను నియమించారు. మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు అశోక్ వర్ధన్ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ పాల్గొన్నారు. ఓబీసీ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

# భక్తి భావన, సేవాగుణం ఉన్న ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలే

### ప్రముఖ పారిశ్రామికవేత్త పూర్ణ చందర్ రావు



జన్నారం, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) : భక్తి భావన, సేవాగుణం ఉన్న ప్రతి కుటుంబంలో ఆయురారో గ్యాలతో సుఖసంతోషాలతో వుంటారని ప్రముఖ పారిశ్రామి కవేత్త మాదడి పూర్ణ చందర్ రావు అ న్నారు. గురువారంరోజున ఆయన జన్నారం మం డలకేంద్రంలోని పలు దుర్గా దేవి మండపాలకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధం గా మండలంలోని బాధంపెల్లి గ్రామంలో ప్రతిష్ఠిం చిన దుర్గాదేవిని దర్శించుకుని భక్తులకు అన్న ప్ర సాద వితరణ చేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ భక్తి భావం,ఓర్పు, సహనం ఉన్న ఆ కుటుంభం అన్ని విధాలుగా సుఖశాంతులతో వుం టారని ప్రతిఒక్కరు భక్తిభావం , సేవాగుణం కలిగి వుండాలని సూచించారు. అమ్మవారి దయతో ప్ర జలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పిసిఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు వున్నారు.

# సింగూరు ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**- హైదరాబాద్‌కు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి**

**- నీటి వృథాను అరికట్టాలి..**

**- అధికారులకు సీఎస్ ఆదేశాలు**



చౌటకూర్ అక్టోబర్ 15: (విజన్ ఆంధ్ర ):– సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు గురువారం ఉదయం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులోని నీటి నిల్వల పరిస్థితిని, తాగునీటి సరఫరాకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా పోలీసు అధికారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.సింగూరు ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.మిషన్ భగీరథ పథకం ద్వారా సుమారు 1,800 గ్రామాలకు తాగునీరు అందుతున్న నేపథ్యంలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, సరఫరా వ్యవస్థలో నీటి వృథాకు అవకాశం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ, భవిష్యత్తులో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. సింగూరు ప్రాజెక్టు నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## - డీఎంహెచ్ఓ డాక్టర్ నరేంద్ర రాథోడ్

నస్పూర్(మంచిర్యాల), అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ నరేంద్ర రాథోడ్ ఆదేశించారు. గురువారం ఆయన నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను, మందుల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ క్రింది అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ: 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ అసంక్రమణ వ్యాధుల (బీపీ, షుగర్ తదితర) పరీక్షలు నిర్వహించి, వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలి. బాధిత రోగులకు క్రమం తప్పకుండా మందులు అందజేయాలి.

డిజిటల్ నమోదు, వైద్య శిబిరాలు: ఆసుపత్రికి వచ్చే ప్రతి ఓపీ కేసుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి. 'ఈ–ఔషధి' పోర్టల్‌లో మందుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. వర్షాకాలం, వ్యాధులు ప్రబలే సీజన్లలో స్థానిక కార్పొరేటర్ల సహకారంతో ప్రభావిత



ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలి.

పరిసరాల శుభ్రత, డ్రై డే: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రతి వారం రెండు రోజులపాటు తప్పనిసరిగా 'డ్రై డే' పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ ఆవరణను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతూ సంబంధిత ఫోటోలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి.

మాతాశిశు సంరక్షణ: గర్భిణుల వివరాలను ఎంసీహెచ్ పోర్టల్‌లో సకాలంలో నమోదు చేసి, క్రమం తప్పకుండా టీకాలు ఇప్పించాలి. ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి. గర్భిణులను స్కానింగ్ పరీక్షలకు తరలించేందుకు 'అమ్మ ఒడి' అత్యవసర సమయాల్లో '108' అంబులెన్స్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.

చేతుల పరిశుభ్రతతోనే వ్యాధులకు చెక్: ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, చేతుల అపరిశుభ్రత వల్ల వ్యాధికారక సూక్ష్మజీవులు సులభంగా శరీరంలోకి ప్రవేశించి డయేరియా, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయన్నారు. ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని, గ్రామీణ సభలు, ఆసుపత్రి ఓపీ ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, నర్సింగ్ అధికారి కవిత, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై ఫారెస్ట్ అధికారుల ఉక్కుపాదం

జన్నారం, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) : అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని సీజ్ చేసినట్లు జన్నారం డివిజన్ ఇంధపల్లి ఎఫ్ ఆర్ ఓ బాబా ఖాదర్ వలి తెలిపారు. గురువారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో ని మొర్రిగూడ గ్రామానికి చెందిన మురిమడుగుల సుధాకర్ గుడివాగు నుండి దేవునిగూడ మీదుగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను టిజి పల్లె వద్ద పట్టుకొని రేంజ్ కు తరలించి సీజ్ చేసి కే సు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మం లో పలువురు ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది తది తరులు ఉన్నారు.

# ఆర్‌కే7, ఆర్‌కే న్యూటెక్ గనుల్లో ఘనంగా చండీ హోమం

## -అమ్మవారిని దర్శించుకున్న మేయర్ దర్శి మధుకర్

నస్పూర్(మంచిర్యాల),అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌కే7, ఆర్‌కే న్యూటెక్ గనుల ఆవరణలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూర్ణాహుతి, చండీ హోమం కార్యక్రమాల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ పాల్గొన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, ఐఎన్‌టీయూసీ (×చీఖజ) జిల్లా అధ్యక్షులు పుదరి తిరుపతిలతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మేయర్ దర్శి మధుకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో గని కార్మికులు, ఉ ద్యోగుల కుటుంబాలు, పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.



ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీలు రౌతు సత్యనారాయణ, మేదరి మహేందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పేరం రమేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ల్యాగాల శ్రీనివాస్, యూనియన్ నాయకులు అశోక్, మెండే వెంకన్న, బొలిశెట్టి శ్రీకాంత్, ఆలయ కమిటీ ప్రతినిధులు, సింగరేణి గని అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బద్రిగూడెం గ్రామసభలో వివాదం

**- నిధుల ఖర్చుల వివరాలు అడిగినందుకు వార్డు సభ్యుడిపై దురుసు ప్రవర్తన చేశారంటూ ఆరోపణ**

**- గ్రామ పంచాయతీ నిధుల లెక్కలు పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్**

చౌటకూర్ అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండల పరిధిలోని బద్రిగూడెం గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశంలో గ్రామ పంచాయతీ నిధుల ఖర్చుల వివరాలపై చర్చ జరుగుతున్న సమయంలో వివాదం చోటుచేసుకున్నట్లు వార్డు సభ్యుడు చింత ఆంజనేయులు ఆరోపించారు. గ్రామ పంచాయతీ నిధులకు సంబంధించిన లెక్కలు అడిగిన సందర్భంలో సర్పంచ్ తండ్రి బైరు యాదయ్య తనతో దురుసుగా ప్రవర్తించి, చొక్కా కాలర్ పట్టుకుని బెదిరించారని ఆయన పేర్కొన్నారు. వార్డు సభ్యుడు చింత ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశానికి ఎలాంటి ఆహ్వానం లేకుండా బైరు యాదయ్య వచ్చారని, తాను వార్డు సభ్యుడిగా గ్రామ పంచాయతీ నిధుల ఖర్చుల వివరాల గురించి ప్రశ్నిస్తున్న సమయంలో తన హోదాను కూడా గౌరవించకుండా దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన ఖర్చుల వివరాలను అడిగే హక్కు తనకు ఉందని ఆయన పేర్కొన్నారు.

**ట్రాక్టర్ టైర్ల కొనుగోలు బిల్లులపై ప్రశ్నలు**

గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు మూడు టైర్లు కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపించారని, ఇందుకు సంబంధించిన బిల్లుల వివరాలపై తనకు సందేహాలు ఉన్నాయని చింత ఆంజనేయులు తెలిపారు. తన వాదన ప్రకారం, 07-02-2026 తేదీతో ఉన్న బిల్లు నంబర్ 106లో రూ.6,250గా, అదే తేదీతో ఉన్న మరో బిల్లు నంబర్ 418లో కూడా రూ.6,250గా నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ రెండు బిల్లులకు సంబంధించిన కొనుగోళ్ల వివరాలు, చెల్లింపుల స్వరూపం, ఖర్చుల నమోదు విధానం ఏమిటో గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడిగినట్లు తెలిపారు. అయితే, తన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన సమయంలో సర్పంచ్ తండ్రి జోక్యం చేసుకుని, తాను లెక్కలు అడగడానికి ఎవరు అంటూ ప్రశ్నిస్తూ బెదిరించారని ఆరోపించారు.

**గత గ్రామసభలోనూ వివరాలు వెల్లడించలేదని ఆరోపణ**

గత గ్రామసభలో కూడా గ్రామ పంచాయతీ నిధుల ఖర్చుల వివరాల గురించి అడిగినప్పటికీ సంబంధిత కార్యదర్శి స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని చింత ఆంజనేయులు ఆరోపించారు. తాజాగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలోనూ అదే అంశంపై ప్రశ్నించగా వివాదం తలెత్తిందని తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆదాయం, ఖర్చులు, అభివృద్ధి పనుల బిల్లుల వివరాలను ప్రజాప్రతినిధులకు, గ్రామ ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన కోరారు.

**వార్డు సభ్యులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి**

గ్రామ పంచాయతీ నిధుల ఖర్చులపై ప్రశ్నించినందుకు ప్రజా ప్రతినిధులపై బెదిరింపులు, దురుసు ప్రవర్తన చోటుచేసుకుంటే గ్రామ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు ఆటంకం కలిగే అవకాశం ఉందని చింత ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు స్పందించాలని, గ్రామ పంచాయతీ నిధుల ఖర్చులపై పూర్తిస్థాయి వివరాలను పరి శీలించి పారదర్శకతకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వార్డు సభ్యులకు విధుల నిర్వహణలో తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# బతుకమ్మ వేడుకల వద్ద ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ !

**- కంచె ఏర్పాటు చేయని విద్యుత్ శాఖ.. మహిళలు, చిన్నారుల ప్రాణాలకు ముప్పు**

భీమదేవరపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామంలో తెలంగాణ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ నిర్వహించే స్థలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కనీసం రక్షణ కంచె కూడా ఏర్పాటు చేయకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. బతుకమ్మ ఆడే ప్రదేశానికి సమీపంలోనే ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నప్పటికీ, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టకపోవడంపై విద్యుత్ శాఖ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బతుకమ్మ వేడుకల్లో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిసినా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ ప్రమాదం జరిగే వరకు అధికారులు స్పందించరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పసికందుకు విద్యుత్ ప్రమాదం జరిగినా మారని తీరు!

సుమారు మూడు నెలల క్రితం భీమదేవరపల్లి మండలంలోని వీరభద్రనగర్‌లో ఓ పసికందు విద్యుత్ ప్రమాదానికి గురైన ఘటనను స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ విద్యుత్ శాఖ అప్రమత్తమై తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రమాదం జరిగాకే స్పందిస్తారా?

బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న వాటి చుట్టూ వెంటనే రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు ట్రాన్స్‌ఫార్మర్ల సమీపానికి వెళ్లకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, పండుగ సమయంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# విష్ణుపురి కాలనీలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు..

## అన్నదాన కార్యక్రమానికి బండి సతీష్ గౌడ్‌కు ఆహ్వానం

బోడుప్పల్,అక్టోబర్15(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడిపల్లి డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి సతీష్ గౌడ్‌ను ముఖ్య అతిథిగా హాజరుకావాలని జై భవాని అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఉత్సవాల నిర్వహణ,అన్నదాన కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లను వివరించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదాన సేవను అందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు



కాలనీవాసుల మధ్య ఐక్యత, సోదరభావం,సామాజిక అనుబంధాలను బలోపేతం చేస్తున్నాయి. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సంప్రదాయాలు,సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ, ప్రేమ్,అభిలాష్ రెడ్డి,అరుణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# భవానీనగర్ రోడ్డు పనులకు మోక్షమెప్పుడో!

**- పెండింగ్ పనులు చేపట్టాలని కాలనీవాసుల విజ్ఞప్తి.. ఇంజినీరింగ్ అధికారులకు ప్రతిపాదనలు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): భవానీనగర్ కాలనీలో సుమారు 100 నుంచి 200 మీటర్ల మేర పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కాలనీవాసులు కోరారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా పరిష్కారం లభించలేదని తెలిపారు. తాజాగా కొంపల్లి డిప్యూటీ కమిషనర్ స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అంచనాలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు పనుల కోసం 2025 డిసెంబరు 15న కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు, ఈ నెల 8న కొంపల్లి డిప్యూటీ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు కాలనీవాసులు వినతిపత్రాలు అందజేశారు. పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ కనీస రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్థల పరిశీలన నిర్వహించి, అంచనాలు రూపొందించి, అనుమతులు, టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది శ్రీరాములు, అంగడి మల్లేష్, దేవర రమేష్, పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్లలో ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం -- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో గురువారం ఐకేపీ (ఇఖ్రా) కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, జీపీఏ ఎం.డి. జబ్బర్, గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, గొరిగె సందీప్, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, బండారి మమత అశోక్, బత్తిని వేణు, కొమ్మరాజుల రేణుక కొమ్మురయ్య, సీఏ రేవతి పాల్గొన్నారు.

అలాగే మాజీ ఎంపీటీసీ మోటె వీరస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, కొయ్యడ రామచంద్ర, కుర్రేముల రమేష్, మారబోయిన ఉప్పలయ్య, జెగ్గం ఆనంద్, శివరాత్రి ఐలయ్య, కురుమ



సంఘం అధ్యక్షుడు కడకంచి ప్రతాప్, జిగురు ఉపేందర్, వాసవి వీవో ఆధ్వర్యంలోని సభ్యులు, హమాలీ సంఘం నాయకులు, మహిళలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- **అనధికార నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి**
- **జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

బెల్లంపల్లి అక్టోబర్ 15 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.

గురువారం బెల్లంపల్లి పట్టణంలోని 17, 18 వార్డులను ఆకస్మికంగా సందర్శించి, ఆయా వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిర్మాణ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డులో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సి.సి. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, నిర్మాణంలో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. 17వ వార్డులో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని పరిశీలించి, మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపట్టడం విరుద్ధమని, సదరు నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలను పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అవసరమైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించి అనధికార నిర్మాణాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనధికార నిర్మాణానికి ఇంటి నంబరు కేటాయించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయడంలో సంబంధిత దరఖాస్తులు, అనుమతులు, ఇతర మున్సిపల్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపు జరిగినట్లు నిర్ధారణ అయితే అట్టి ఇంటి నంబరు వివరాలను నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ వ్యవస్థ నుంచి తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో అనధికార నిర్మాణాలకు ఇంటి నంబర్లు కేటాయించడం, వాటికి సంబంధించిన వివరాలను మున్సిపల్ రికార్డులలో నమోదు చేయడం వంటి అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రణాళిక



అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు క్రమబద్ధమైన పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు నాణ్యమైన రహదారులు, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# కలెక్టరేట్‌లో ఘనంగా ఆరవ రోజు బతుకమ్మ సంబరాలు



మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గురువారం ఆరోశ్రీవ రోజు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్, నీటిపారుదల, రిజిస్ట్రేషన్, వ్యవసాయ శాఖ, జిల్లా సహకార శాఖ, పి.డి ఆత్మ (ఆత్మ), షెడ్యూల్ కులాల సంక్షేమ అభివృద్ధి, శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళా ఉద్యోగినులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటూ పండుగ ప్రత్యేకతను చాటిచెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్. బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డి.ఆర్.ఓ నిర్మల,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని సునీత ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు పత్తి పంటను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

చౌటకూర్ అక్టోబర్ 15 విజన్ ఆంధ్ర ) చౌటకూర్ మండలానికి చెందిన కౌలు రైతు గొల్ల మహేష్ సాగు చేస్తున్న పత్తి పంటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర జిల్లా అధికారులు పరిశీలించారు.చౌటకూర్ ప్రాంతంలో గొల్ల మహేష్ తనకు కౌలుకు తీసుకున్న ఏడు ఎకరాల భూమిలో పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్, అధికారులు పత్తి సాగు వివరాలను పరిశీలించారు.రైతులు సాగు చేస్తున్న పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై అధికారులు అవగాహన పొందే అవకాశం ఉంటుంది. ఈ పర్యటనలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బి.వి. రాజు 106 వ జయంతి

నర్సాపూర్, అక్టోబర్ 15:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్‌టెక్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని గురువారం నాడు నిర్వహించారు. సామాజిక సేవ, మానవతా విలువలను పెంపొందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజ సేవకు విశేష కృషి చేసిన డా. బి.వి. రాజు ఆశయాలకు అనుగుణంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్‌టీఆర్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, మానవతా దృక్పథం మరింత పెంపొందించేందుకు కృషి చేశారు. ఇలాంటి కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, సమాచార సాంకేతిక విభాగాధిపతి దశరథ రామయ్య, అన్ని విభాగాల అధిపతులు, కార్యక్రమ సమన్వయకర్తలు, అధ్యాపకులు, జనరల్ మేనేజర్ బాపి రాజు, ఏజియన్ ఫైనాన్స్‌కు చెందిన కాంతారావు, అధ్యాపక సమన్వయకర్త కృష్ణ ప్రసన్న, విద్యార్థి సమన్వయకర్తలు ఉత్తేజ్ మరియు హర్షిత్ పాల్గొన్నారు



# రేగోడులో ఘనంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**- లినోబుల్ యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**

**- స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 33 యువకులు**

మెదక్ /అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ) రేగోడు మండల కేంద్రంలో భారత మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.కలాం చిత్రపటానికి నోబుల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించగా,అనంతరం గ్రామ సర్పంచ్,పెద్దలు, ప్రజా ప్రతినిధులు,మండల యువత నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రేగోడ్ నోబుల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా కలాం జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. 33 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని నిర్వాహకులు నోబుల్ యూత్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.ఈ సందర్భంగా నోబుల్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రక్తదాతలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,యువతతో పాటు కార్యక్రమానికి విశేష ప్రచారం



కల్పించిన ప్రెస్ సభ్యులకు నోబుల్ యూత్ అసోసియేషన్ తరపున నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా,పీసీసీ సభ్యులు మున్నూరి కిషన్,మాజీ సర్పంచ్ మన్నే భాస్కర్,ఎస్ఐ పోచయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్,గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్,మాజీ ఎంపీటీసీలు గొల్ల నర్సింలు,అనిత రామగౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిదిరె కృష్ణ, శంకరప్ప,బిజిలిపురం వీరప్ప,ఉత్తమ రక్త దాత శాంరాయినోళ్ళ సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ విస్తృత తనిఖీలు చేపట్టాలి

**- హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో ఆహార నాణ్యతపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి.**

**- సీపీఎం డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు**



నర్సాపూర్, అక్టోబర్ 15:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో ఆహార నాణ్యతపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంటనే విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు డిమాండ్ చేశారు.

నర్సాపూర్ పట్టణంలో అనేక హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తున్నప్పటికీ, అక్కడ ప్రజలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాల అమలుపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా వ్యవహరించే హోటళ్ల యాజమాన్యాలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇటీవల ఒక మండీ హోటల్‌లో భోజనం చేసిన 20 మందికి పైగా అస్వస్థతకు గురికావడం, ఒకరు మృతి చెందినట్లు వెలువడిన సమాచారం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కడారి నాగరాజు పేర్కొన్నారు.

ఈ ఘటన ఆహార భద్రత పర్యవేక్షణలో ఉన్న లోపాలను పరిశీలించాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నర్సాపూర్ పట్టణంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో అధికారులు తనిఖీలు నిర్వహించి కింది అంశాలను పరిశీలించాలి: ఆహార పదార్థాల నాణ్యత, తయారీలో ఉపయోగించే ముడి సరుకుల నాణ్యతను తనిఖీ చేయాలి. వంటగదులు, భోజనం తయారు చేసే ప్రదేశాల్లో పరిశుభ్రతను పరిశీలించాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసే విధానం, వాటి గడువు తేదీలను తనిఖీ చేయాలి. ప్రజలకు కలుషిత ఆహారం విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆహార భద్రత నిబంధనలు పాటించని హోటళ్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతర తనిఖీలతో పాటు పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలి. హోటళ్లలో భోజనం చేయడం సామాన్య ప్రజల రోజువారీ జీవితంలో భాగమని, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు అనేకమంది హోటళ్లలో లభించే ఆహారంపై ఆధారపడుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆహార నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించడం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు.

ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం హోటళ్ల యాజమాన్యాల బాధ్యత కాగా, ఆహార భద్రత ప్రమాణాలు అమలయ్యేలా చూడటం సంబంధిత అధికారుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నర్సాపూర్ పట్టణంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు డిమాండ్ చేశారు.



## సీసీఎస్ మరియు భూపాలపల్లి పోలీసుల సంయుక్త చర్యతో చిన్నారి బంగారు హనుమాన్ లాకెట్ దొంగతనం కేసు చెందింపు.

భూపాలపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ) పట్టణంలోని మైసమ్మ కాలనీకి చెందిన జరుపుల బాలాజీ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఈ నెల 11వ తేదీ సాయంత్రం కాసం ఫ్యాషన్ మాల్‌కు షాపింగ్ నిమిత్తం వెళ్లారు. షాపింగ్ ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం, మరుసటి రోజు ఉదయం తన చిన్నారి మెడలో ఉన్న బంగారు హనుమాన్ లాకెట్ కనిపించకపోవడాన్ని గమనించారు. చిన్నారి మెడపై గోళ్లతో గీరినట్లుగా గుర్తులు ఉండటంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తు చేపట్టడం జరిగింది. సీసీటీవీ ఆధారంగా దొంగతనానికి పాల్పడిన నాచారం నివాసి మంజు కవిత, భర్త శ్రీధర్‌ను గుర్తించి పట్టుకోవడం జరిగింది. విచారణలో చిన్నారి మెడలోని బంగారు హనుమాన్ లాకెట్‌ను దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకోవడం జరిగినది. ఈ కేసులో తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా షాపింగ్ మాల్స్, మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులు చిన్నపిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలకు బంగారు ఆభరణాలు ధరింపజేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, దొంగతనం జరిగినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని భూపాలపల్లి పట్టణ సీఐ శ్రీ సి.హెచ్. శ్రీనివాస్ కోరడం జరిగినది.

# గజ్వేల్ మార్కెట్ కార్మికుల 6 నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

- డంపింగ్ యార్డులా మారిన ఆదర్శ వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్
- రేపటిలోగా జీతాలు ఇవ్వకుంటే రాజీవ్ రహదారి దిగ్బంధం
- గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, 15 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర): గజ్వేల్ పట్టణంలోని ఆదర్శ ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల చెత్తాచెదారం, కుళ్ళిన వ్యర్థాలతో డంపింగ్ యార్డులా మారి కంపు కొడుతోందని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌ను పరిశీలించిన ఆయన, నిర్వహణ లోపంపై అధికారులను, ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచి, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు సైతం మెచ్చిన ఈ మార్కెట్ నేడు దుర్భర స్థితికి చేరిందన్నారు. మార్కెట్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు గత 6 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం అత్యంత దారుణమన్నారు. జీతాలు రాక కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక కన్నీరుమున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, వారికి తక్షణ ఆర్థిక సాయం అందించారు. రేపటిలోగా కార్మికుల బకాయి జీతాలను చెల్లించకపోతే కార్మికులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. దుర్వాసన, దోమల బెడదతో వ్యాపారాలు సాగక దుకాణదారులు తీవ్రంగా నష్టపోతున్నారని, మరోవైపు మార్కెట్ ఆవరణలో నాణ్యతలేని షట్టర్లు నిర్మిస్తూ కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వామి, నాయకులు అహ్మద్, హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా అదనపు కలెక్టర్ వి. రాములు

నస్పూర్(మంచిర్యాల), అక్టోబర్ 15(విజన్ ఆంధ్ర): భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'భూ భారతి' పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు ఆదేశించారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు భూ భారతి పోర్టల్‌లో పాస్‌బుక్ డేటా సవరణ సేవలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌తో కలిసి హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పోర్టల్‌లో డేటా సవరణ విధివిధానాలు, దరఖాస్తుల క్షుణ్ణ పరిశీలన, పరిష్కార ప్రక్రియలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

జీ.ఓ. 59, 76 దరఖాస్తులు: జీ.ఓ. నంబర్ 59, 76లకు సంబంధించిన భూ సమస్యలపై క్షేత్రస్థాయి విచారణలు త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత రికార్డులను పక్కాగా సిద్ధం చేయాలి.



సాదాబైనామా క్రమబద్ధీకరణ: సాదాబైనామా దరఖాస్తులపై గ్రామస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హమైన వాటిని వెంటనే పరిష్కరించాలి. ప్రజావాణి సమస్యలు: ప్రజావాణిలో అందిన దరఖాస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలకు సకాలంలో రెవెన్యూ సేవలు అందించడంలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి సూపరింటెండెంట్, డి సూపరింటెండెంట్, ఎఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్

నస్పూర్ (మంచిర్యాల), అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం రాబోయే జనగణనలో తప్పనిసరిగా ఓబీసీ కాలమ్‌ను చేర్చి, ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సీసీ కార్నర్‌లో సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ... బ్రిటిష్ కాలంలో 1931 తర్వాత దేశంలో బీసీ కుల గణన జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా బీసీ కుల గణన చేపట్టకపోవడం ముమ్మాటికీ బీసీలపై వివక్ష చూపడమేనని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా జరిగిన ప్రజా ఉద్యమాల ఫలితంగా 10 రాష్ట్రాల అసెంబ్లీలు కుల గణన కోసం తీర్మానాలు చేసి కేంద్రానికి పంపాయని గుర్తుచేశారు. గతంలో పార్లమెంటు వేదికగా కులగణన చేపడతామని హామీ ఇచ్చిన ప్రధాని




మోదీ, ఇప్పుడు మాట తప్పడం బాధాకరమని అన్నారు. జనగణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్ కేటాయించకపోవడం అంటే బీసీ సమాజాన్ని మోసగించడమేనని విమర్శించారు. కులగణన జరిగితే చట్టసభల్లో బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు, అలాగే విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే కేంద్ర పాలకులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు దక్కాల్సిన ప్రజాస్వామ్య వాటాను ఇంకెన్నాళ్లు తొక్కిపెడతారని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రధాన ప్రతిపక్షమైన 'ఇండియా' కూటమి కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే స్పందించి జనగణనలో ఓబీసీ కాలమ్‌తో పాటు యూనిక్ కోడ్ కేటాయించకపోతే, దేశవ్యాప్తంగా బీసీలను ఏకం చేసి బీజేపీని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఓబీసీ కాలమ్ సాధించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తేల్చిచెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, జిల్లా అధ్యక్షులు కంచర్ల సదానందం, నాయకులు వేముల అశోక్, పెద్దల చంద్రకాంత్, దేవస్థాన నాగరాజ్, ఎండీ లతీఫ్, తంగళ్ళపల్లి బాపు, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ముధోల్ : అక్టోబర్ 15: విజన్ ఆంధ్ర : ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో నిర్వహించిన శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సర్వేశ్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సాపేవారు కిష్టయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచులు ఆరిఫ్, గంగశేఖర్, ఉపసర్పంచ్ సాయినాథ్ గౌడ్, మాజీ సర్పంచులు సత్యనారాయణ, హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి విఠల్ కంబ్లెతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## డాకూరి గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యములో మంచినీటి వాటర్ పంపిణీ

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 15 : జోగిపేట సద్దుల బతుకమ్మ రంగురంగు పూలతో జోగిపేట పట్టణంలో గురువారం బతుకమ్మ పండుగ సందర్భంగా

పురస్కరించుకొని డాకూరి గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యములో వారి కుమారుడు డాకూరి వెంకటేశం పట్టణంలోని బతుకమ్మ విడిచి వెళ్ళే మహిళలకు జోగిపేట పెద్దచెరువు వద్ద వాటర్ పంపిణీ చేశారు ఈ వాటర్ పంపిణీ కార్యక్రమము పట్టణములో దాదాపు 15 సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు ఈ వాటర్ పంపిణీకి విశేష స్పందన వచ్చింది మహిళలు డాకూరి వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాకూరి వెంకటేశం మాట్లాడుతూ డాకూరి గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యములో ఈ వాటర్ పంపిణీ చేయడం సంతోషముగా ఉన్నది పట్టణంలోని మహిళలకు అందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య,సురేందర్



గౌడ్ కౌన్సిలర్స్ అరుణ్,కోశికె రాజశేఖర్,పట్లోల్ల రేఖ ప్రవీణ్,పట్లోల్ల శ్రీనివాస్,శశిరేఖ అనిల్,మాజీ కౌన్సిలర్ డాకూరి శంకర్, శరత్ బాబు,పిట్ల లక్ష్మణ్,సీనియర్ నాయకులు సురోత్తం రెడ్డి,సార శివకుమార్,గుర్రపు కృష్ణ,ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు కో ఆప్షన్ మెంబెర్ జీషణ్, తదితరులు పాల్గొన్నారు

## యువ న్యాయవాది ఐశ్వర్య మృతిపై న్యాయవాదుల ఆగ్రహం

హైదరాబాద్: అక్టోబర్ 15: మెడికవర్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే యువ న్యాయవాది ఐశ్వర్య మృతి చెందిందని ఆరోపిస్తూ న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్య ప్రజల పరిస్థితి ఇంకెలా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అడ్వకేట్ ప్రొటెక్షన్ ఫోరం, ఏఎంఎస్ లా కాలేజీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బీడీ కాలనీలోని ఏఎంఎస్ లా కాలేజీ నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పలువురు న్యాయవాదులు పాల్గొని ఐశ్వర్య మృతికి సంతాపం తెలిపారు. కొవ్వొత్తులు చేతబట్టి న్యాయం కోసం నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం,



వారి ప్రాణాలను కాపాడటం వైద్యుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్కరి ప్రాణం పోయినా ఆ కుటుంబం జీవితాంతం తీరని వేదనను అనుభవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐశ్వర్య మృతి ఆమె కుటుంబానికి మాత్రమే కాకుండా న్యాయవాదుల సమాజానికి కూడా తీరని లోటని అన్నారు. ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా

**- మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**- ఐశ్వర్యకు న్యాయం చేయాలని క్యాండిల్ ర్యాలీ**

విచారణ చేపట్టాలని, నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రులలో వైద్య సేవల పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేయాలని కోరారు.

యువ న్యాయవాది ఐశ్వర్యకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు.

ఈ క్యాండిల్ ర్యాలీలో అడ్వకేట్లు తారక మహేశ్వరి ,పెండశీ మానస ,హరి చందన, షారోన్ ,శ్రీకాంత్ ,స్పర్శ, ప్రవంతి, న్యాయ విద్యార్థి సేన హర్షద్, ఎస్ఎఫ్ఐ నాగేందర్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

## వైద్యుల గుండె ఘోష ప్రభుత్వానికి పట్టదా!

**- వైద్యులకు బతుకు భరోసా కరువైందా?**

**- తెగించి సేవలు.. నేడు**

**- ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె.**

**- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి సంఘీభావం!**

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 15: ప్రపంచమంతా కరోనా మహమ్మారికి భయపడి తలుపులు మూసుకున్నప్పుడు.. వారు ఆస్పత్రుల తలుపులు తెరిచి నిలబడ్డారు. కన్నబిడ్డలను కౌగిలించుకోవడానికి కూడా భయపడిన రోజుల్లో.. అపరిచిత రోగుల ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టారు. ఇంట్లో తమ కోసం ఎదురుచూసే కుటుంబ సభ్యుల ఆందోళనను గుండెల్లో దాచుకుని విధులు నిర్వహించారు. నాడు ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చిన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది నేడు తమ బతుకులకు భరోసా ఇవ్వాలంటూ రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నాడు రోగుల ప్రాణాల కోసం పోరాడిన చేతులు.. నేడు తమ ఉద్యోగ భద్రత కోసం పోరాడుతున్నాయి!

మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులకు మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించిన ఉద్యోగుల సేవలను




ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు.

తెల్లకోటు వెనుక ఎన్నో కన్నీటి కథలు!

తెల్లకోటు ధరించిన ప్రతి వైద్యుడి వెనుక ఒక కుటుంబం ఉంటుందని, ప్రతి ఆరోగ్య ఉద్యోగి జీవితంలో ఎన్నో బాధ్యతలు ఉంటాయని గుర్తుచేశారు. రోగులకు ధైర్యం చెప్పే ఉద్యోగులే తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందాల్సి రావడం విచారకరమన్నారు.

ప్రజలకు వైద్య సేవలు అందించే ఉద్యోగులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వాన్ని వేడుకోవాల్సిన పరిస్థితి ఉండకూడదని పేర్కొన్నారు.

17 వేల మంది ఆవేదనను ఆలకించండి!

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారని పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగులకు నేరుగా వేతనాలు చెల్లించాలని, ఏళ్ల తరబడి పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. ఏటా ఐదు శాతం ఇంక్రిమెంట్, ఎనిమిది శాతం లాయల్టీ బోనస్, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

జీవో నంబర్ 60, 1195 ప్రకారం పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు.

ప్రాణదాతల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!

కరోనా సమయంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బందిని ప్రశంసించిన సమాజం, ప్రభుత్వం వారి ఉద్యోగ భద్రత విషయంలోనూ బాధ్యతగా వ్యవహరించాలని పద్మా దేవేందర్‌రెడ్డి సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు.

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమా కూడా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.



# రాఘవేంద్ర కాలనీలో ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 16: కూకట్‌పల్లి నియోజకవర్గం, కైతలాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటూ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, మూసాపేట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు అమీర్, స్థానిక నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ ఫేజ్ కాలనీ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందనలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 16: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ 9వ ఫేజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గురువారం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైన చెల్లుబోయిన రమేష్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్లు బ్రిజేష్, వెంకటరత్నం, వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీ సీహెచ్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలు యు. రాంగోపాల్, విజయ్ కుమార్ రాజు, సీతారామరాజు, లీగల్ అడ్వైజర్ జి. మీనాక్షి, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతరావు, ట్రెజరర్ బ్రహ్మారెడ్డి, కల్చరల్ సెక్రటరీ వెంకట్ రాజుతో పాటు కార్యవర్గ సభ్యులు విశాలి, రమణ, కృష్ణారెడ్డి, ప్రసాద్ నాయక్, జి. శ్రీనివాస్, చంద్రమౌళి, ఎస్. శ్రీనివాసరావు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, మౌలిక సదుపాయాల మెరుగుదలకు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. కాలనీ సంక్షేమం కోసం అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు.కాలనీ అభివృద్ధికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తూ నివాసితుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, నూతన కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేతలు, అభిమానుల సమక్షంలో ఘనంగా ఎమ్మెల్యే గాంధీ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 16: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు గురువారం నేతలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్ రావు, ఊట్ల చంద్రారెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్, బిల్డర్ కేటీఆర్, శివరాజ్ గౌడ్, సమ్మారెడ్డి, అల్లం మహేష్, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,




ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. నాయకులు, అభిమానుల రాకతో జన్మదిన వేడుకలు సందడిగా జరిగాయి.

# మహిళా రైతుదినోత్సవాన్నినిర్వహించిన భారతీయ మొక్కజొన్నపరిశోధన సంస్థ

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ICAR) పరిధిలోని భారతీయ మొక్కజొన్న పరిశోధన సంస్థ (IIMR), లూధియానా, పంజాబ్ ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 15న తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా, DDA (FTC) కార్యాలయం నందు మహిళా రైతు దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డి. డి. ఏ ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్, మహబూబ్నగర్ శ్రీ. బి.వెంకటేష్ గారు. పాల్గొనడం జరిగింది. వ్యవసాయం, గ్రామీణ జీవనోపాధిలో మహిళా రైతులు అందిస్తున్న సేవలను గుర్తించడం, వ్యవసాయ అభివృద్ధిలో వారి క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

ఈ కార్యక్రమంలో భారతీయ మొక్కజొన్న పరిశోధన సంస్థ నిర్వహిస్తున్నముందస్తు ప్రదర్శనా క్షేత్రాలు మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తి కార్యక్రమాల్లో మహిళా రైతుల భాగస్వామ్య ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా మెరుగైన మొక్కజొన్న సాగు సాంకేతికతలను అవలంబించడం, వాటి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడం, మూల్యాంకనం చేయడంలో మహిళా రైతుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. మెరుగైన సాగు సాంకేతికతల వినియోగంతో పాటు, మొక్కజొన్నతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ ద్వారా మహిళా రైతులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశాలను కూడా వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో చురుకుగా పాల్గొంటున్న మహిళా రైతులను వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి వారు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా సన్మానించారు. వారి కృషిని అభినందించడంతో పాటు వ్యవసాయ కార్యకలాపాలు, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత




ప్రోత్సహించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమాని ఉద్దేశించి శ్రీ. బి.వెంకటేష్ ఐణబా(ఖీజ) గారు మొక్కజొన్న సాగు మరియు ప్రాముఖ్యత ప్రయోజనాలు మరియు వరి, చెరకు పంటలతో పోలిస్తే మొక్కజొన్నకు సాధారణంగా తక్కువ నీరు అవసరమవుతుందని, నీటి పొదుపు ఉ వ్యవసాయంలో ఈ పంటకు ఉన్న ప్రాధాన్యతను మరియు ఘన జీవామృతం మరియు ఇతర సహజ వ్యవసాయ ద్రావణాలు, పదార్థాల తయారీ విధానం మరియు వినియోగం గురించి అవగాహన కల్పించడం జరిగింది.

డా. సి.సుస్మిత గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొక్కజొన్న యొక్క వివిధ ఉపయోగాలను రైతులకు తెలియజేయడం మొక్కజొన్న ఆహారం మరియు పశువుల దాణా తయారీ, స్వీట్ కార్న్ ఉత్పత్తి, ఇథనాల్ తయారీ మరియు వివిధ పరిశ్రమలకు ముడిసరుకుగా వినియోగిస్తారు అని తెలిమజేశారు.

శాస్త్రవేత్త డా.పి.ఎల్.సౌజన్యగారు మొక్కజొన్నసాగు,మెరుగైన పంటయాజమాన్యపద్ధతులు మరియు పంటసంరక్షణకు సంబంధించిన వివిధఅంశాలపైసాంకేతిక అవగా హనకల్పించారు.ముఖ్యంగా మొక్కజొన్నపంటను ఆశించే ప్రధాన చీడపీడలు,తెగుళ్లయాజమాన్యంపై అవగాహన కల్పించారు.మెరుగైన మొక్కజొన్నసాగుసాంకేతికతలు, తగిన పంట యాజమాన్య పద్ధతులను అవలంబించడం ద్వారా పంట ఉత్పాదకతను పెంచడం, సాగుఖర్చులను తగ్గించడం మరియు వ్యవసాయ లాభదాయకతను మెరుగుపరచడం వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా మహిళా రైతులతో ముఖాముఖి చర్చ నిర్వహించి, క్షేత్రస్థాయిలో వారి అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ ఉత్పాదకత మరియు ఆదాయాన్ని మెరుగుపరచుకోవడానికి అవసరమైన అంశాలను తెలుసుకున్నారు. వ్యవసాయ అభివృద్ధిలో మహిళా రైతులను ముఖ్య భాగస్వాములుగా గుర్తించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా సుస్థిరమైన, లాభదాయకమైన వ్యవసాయంలో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయుడంఅవసరమని పేర్కొంటూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 80 మంది రైతులు పాల్గొనగా, వారిలో 60 మంది మహిళా రైతులతో పాటు శాస్త్రవేత్తలు, ఇతర సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డి డి ఏ ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్ మహబూబ్నగర్ శ్రీ. బి.వెంకటేష్ గారు.-ాణ శ్రీమతి బి మాధవి గారు అదేవిధంగా ఏవో చంద్రిక మరియు మహిళా రైతులు కూడా పాల్గొనడం జరిగింది. భారతీయ మొక్కజొన్న పరిశోధన సంస్థ, వింటర్ నర్సరీ సెంటర్, హైదరాబాద్‌కు చెందిన శాస్త్రవేత్తలు డా. పి. ఎల్. సౌజన్య, డా. కె. ఆర్. యతీష్ మరియు డా. సి.సుస్మిత ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి నిర్వహించారు. మహిళా రైతుల సేవలను గుర్తించడం, వ్యవసాయ అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా దీనిని నిర్వహించారు.



## పద్నాలుగు ఇసుక టిప్పర్ల పట్టివేత ఇసుక మాఫియా అధికారుల మధ్య వాదనలు

నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) తెలకపల్లి మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలో గురువారం అక్రమంగా ఇసుక డంపును తహసిల్దార్ విజయ్ కుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు అనంతరం 14 టిప్పర్ల ఇసుకను స్వాధీనం చేసుకొని చిన్న ముద్దునూరు పిఎసిఎస్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు ఈ క్రమంలో ఓ ఉద్యోగికి ఓ జర్నలిస్టు ఫోన్ చేయగా ఫోన్ ఆన్ లో ఉండడంతో అధికారులకు ఇసుక మాఫియా మధ్య వాదనలు జరిగినట్టు తెలిసింది

# కలాం ఆశయాలకు ప్రతిరూపంగా విగ్రహావిష్కరణ!

**- రాజీవ్ గృహకల్పలో భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**- యువతకు కలాం జీవితం స్ఫూర్తిదాయకం**

**- కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజల భాగస్వామ్యం**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 విజన్ ఆంధ్ర ప్రతినిధి: భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవలను స్మరించుకుంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బండారి లేఔట్ డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప వద్ద ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలాం దేశానికి అందించిన సేవలను, శాస్త్ర సాంకేతిక రంగంలో ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. సామాన్య కుటుంబం నుంచి ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ అత్యున్నత పదవిని అధిష్ఠించిన కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత కలలను కనడంతోపాటు వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన జీవితం సందేశమిస్తుందని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షుడు వాసు వరగాని, ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి), మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కె. అమృతయ్య పాల్గొన్నారు. అలాగే కమిటీ నిర్వాహకులు మొయినుద్దీన్, రఫత్, రామచంద్ర నాయక్, సరిత లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్లా, నయాబ్, బాలరాజు, ప్రసాద్ గౌడ్, వెంకటేశ్వర్ గౌడ్, శ్యామ్ గౌడ్, బాలయ్య తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ వల్లనే కరవు వచ్చిందని బీఆర్ఎస్ అనడం వాళ్ల పైశాచిక ఆనందానికి ఇది నిదర్శనం..

**- ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్తాన్ రాష్ట్రాలతో పాటు బ్రిటన్, జపాన్ లాంటి దేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఉందా..?**

**- అక్కడ ఎలా ఏ సమస్య ఉంది?**

**- 100 దేశాల్లో ఎల్ నినో ఈ సమస్య ఉంది..**

**- మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు..**

**- అబద్ధాలతోనే అధికారంలోకి రావాలని, ప్రభుత్వంపై బురదజల్లాలని చూస్తున్నారు..**

**- ఎవరు పక్క రాష్ట్రాలకు వెళ్లి క్షుద్రపూజలు చేశారో, చేతబడి చేశారో తెలంగాణ ప్రజలకు తెలుసు.. ప్రజలు అమాయకులు కాదు..**

**- 2015లో కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 515 టీఎంసీలు చాలని ఎవరు సంతకం పెట్టారు? సంతకం పెట్టినవాడు మనిషేనా? - శాశ్వతంగా తెలంగాణకు కృష్ణా జలాల్లో మరణశాసనం రాసింది ఎవరు?**

**- కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను శాశ్వతంగా ధారాదత్తం చేసింది మీరు కాదా?**

**- చంద్రబాబు ముందు మోకరిల్లి సంతకం పెట్టింది మీరు..**

**- రోజమ్మ, రాగి సంకటి పెడితే రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పింది మీరు..**

**- పాలమూరుకు నీళ్లు ఇవ్వాలని ఒక్కరోజైనా మాట్లాడారా?**

పాలమూరు-రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, డిండి, సీతారామసాగర్‌ను ఎందుకు పూర్తి చేయలేదు..

సాగునీటి ప్రాజెక్టులపైన ఒక లక్షా 80 వేల కోట్లు ఖర్చు చేశారు. 40 వేల కోట్లు బకాయిలు పెట్టిపోయారు.. పాలమూరు-రంగారెడ్డి పంపులు ఆన్ చేస్తే దానిపైన కూడా కడుపుమంట, కళ్లు.. కృష్ణా నీటిని శాశ్వతంగా చంద్రబాబుకు, జగన్‌కు తాకట్టు పెట్టారు..

కృష్ణా జాలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా అంత నష్టం జరగలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగింది..

అసెంబ్లీలో చర్చ పెడితే రావడం లేదు..

కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమా?

మేడిగడ్డను కూలగొట్టి మళ్లీ కట్టాలని నిపుణులు చెబుతున్నారు..

గోదావరిపై ప్రాజెక్టులు కట్టలేదు..

ఏదో రకంగా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్నదే ఉద్దేశం.

వాళ్ల అవినీతి, దొంగతనాలపై చర్చ జరగొద్దు అన్నదే వాళ్ల ప్రయత్నం..

ఇంగితజ్ఞానం ఉపయోగించి మాట్లాడే ముందు ఆలోచించుకోవాలి..

ఏపీ, మహారాష్ట్ర, బ్రిటన్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా? అక్కడ ఎందుకు ఎల్‌నినో ప్రభావం ఉంది?

అబద్ధాలతోనే అధికారంలోకి వస్తామన్న భ్రమల్లో ఉన్నారు..

పదేపదే అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మరు..ఎప్పుడైనా అసెంబ్లీలో గోదావరి, కృష్ణా జలాలపై మేం చర్చకు సిద్ధం.. నీటి హక్కులను ఏ విధంగా హరించారో చర్చించడానికి మేం సిద్ధం..

అబద్ధాలు చెప్పడం ఆపనంతకాలం మేం నిజాలు చెబుతూనే ఉంటాం.. మేం నిజాలు చెబితే మీరు తలకాయ ఎక్కడ పెట్టుకోవాలో తెలియదు.. కొండపోచమ్మ నుంచి పంచపాండవుల చెరువుకు ఒక కాలువ తవ్వారు. పాంచపాండవుల చెరువు నుంచి నేరుగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోని 400 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నారు..

కేసీఆర్‌కు ఎందుకు ఈ ప్రత్యేకమైన సౌకర్యం ఉంది?

దీనిపై నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేద్దామా?

కేసీఆర్‌కు నీళ్లు ఇవ్వాల్సిన అవసరం ఏముంది?

పంపుల కనెక్షన్‌ను తొలగించడానికి కేసీఆర్ ముందుకు వస్తారా?

పంచపాండవుల చెరువు నుంచి నీళ్లు ఎవరి పొలాలకు వెళ్తున్నాయో చూసి తెలంగాణ ఎవరి పాలైందో చెప్పాలి.. విద్యుత్ సంక్షోభం రాబోతుందని 1,040 మెగావాట్ల భద్రాద్రి పవర్ ప్లాంట్, 4,000 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కేసీఆర్ హడావుడి చేశాడు.. నామినేషన్ బేసిస్‌పై ప్లాంట్లు ఇస్తున్నట్లు కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటించారు.. ఇందులో అవినీతి ఉందని మేం వ్యతిరేకించాం.. ఛత్తీస్‌గఢ్ నుంచి 1,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుపై విద్యుత్ రంగ నిపుణుడు రఘుతో పాటు అందరం వ్యతిరేకించాం.. యాదాద్రి సూపర్ క్రిటికల్ పవర్ ప్రాజెక్టు కట్టడానికి రూ.17,950 కోట్లతో ఒప్పందం చేసుకున్నారు..

మూడేళ్లలో కడతామని బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం చేసుకున్నారు..

యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం రూ.37,781 కోట్ల వ్యయం పెరిగింది. 110 శాతం అంచనాలు పెరిగాయి..

తొమ్మిదిన్నర కోట్ల రూపాయలు ఒక యూనిట్‌కు ఖర్చవుతోంది..

అదే సమయంలో భద్రాద్రిలో ఎన్టీపీసీ కేవలం రూ.7.50 కోట్లతో యూనిట్‌ను పూర్తి చేసింది.. ప్రతి మెగావాట్‌కు రెండు కోట్ల రూపాయల అంచనా పెరిగింది. దీనికి బాధ్యులు ఎవరు?

8 వేల కోట్ల రూపాయలను అక్రమంగా ఎవరు తిన్నారు?

50 శాతం ఇంపోర్టెడ్ బొగ్గు, సింగరేణిలో జీ9 బొగ్గుతో యాదాద్రిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తామని కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారు..

విదేశీ బొగ్గు గురించి మేం మాట్లాడలేదు.కేసీఆర్ హయాంలో ఎంఎస్‌పీసీతో 2016లో ఒప్పందం చేసుకున్నారు.యాదాద్రికి కావాల్సిన 14 మిలియన్ టన్నుల బొగ్గులో 7 మిలియన్ టన్నుల దిగుమతి బొగ్గు కోసం డిసెంబర్ 9, 2016న ఒప్పందం చేసుకున్నారు. గ్రేడ్ 9 బొగ్గును దిగుమతి చేసుకుంటామని ఒప్పందంలో పేర్కొన్నారు.బొగ్గు ఉత్పత్తి చేసే దగ్గరే పవర్ ప్రాజెక్టులు నిర్మిస్తారు.బొగ్గు, నీళ్లు అందుబాటులో ఉండే ప్రాంతంలోనే పవర్ ప్రాజెక్టులు కడతారు. సింగరేణి ప్రాంతంలో కాకుండా దామరచర్లలో యాదాద్రిని నిర్మించారు. గ్రేడ్ 9 వద్దు, ఏదైనా నడుస్తుందని ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు.గ్రేడ్ 9 నుంచి గ్రేడ్ 18 వరకు వివిధ రకాల బొగ్గు ఉంటుంది.గ్రేడ్ 9 కాకుండా మిగిలిన రకం బొగ్గును విద్యుత్ ఉత్పత్తికి వాడితే బూడిద ఎక్కువగా వస్తుంది..7 మిలియన్ టన్నుల దిగుమతి బొగ్గు తెస్తున్నామని 2016లో రైల్వేకు ఒక లేఖ రాశారు.ఈ ఒప్పందాల వెనుక ఉన్న ప్రతిభావంతుడు ఎవరు? నమస్తే తెలంగాణలో 100 కోట్లు పెట్టి షేర్లు కొన్నది ఎవరు? ఆ ముసుగు వీరుడు ఎవరు?

దిగుమతి బొగ్గుపై విచారణ కావాలని కేటీఆర్ లేఖ రాశారు..

దిగుమతి బొగ్గుపై ఏ విచారణకైనా ఆదేశించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఏ విచారణ కావాలో కేటీఆర్ అడగాలి..

ప్రజా కోర్టు ముందు బహిరంగ విచారణకైనా సిద్ధం.

సింగరేణిని నిండా ముంచి ఈ ప్రాజెక్టును కట్టారు..

యాదాద్రి ప్రాజెక్టును మణుగూరు ప్రాంతంలో కట్టి ఉంటే ఖర్చు తగ్గేది. యూనిట్ రూ.4.62కు మణుగూరులో విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. యూనిట్ రూ.3.94కు కొత్తగూడెంలో విద్యుత్ ఉత్పత్తి అవుతోంది.. సింగరేణి 1,2 లో యూనిట్ కు రూ.4.05కు విద్యుత్ ఉత్పత్తి అవుతోంది.. యాదాద్రిలో యూనిట్ రూ.6.60కు ఉత్పత్తి అవుతోంది.. రూ.2.20 అదనంగా పడుతోంది..

యాదాద్రి వల్ల 50 వేల కోట్ల అదనపు భారం పడుతుంది..

వచ్చే 25 ఏళ్లలో లక్ష కోట్ల నష్టం జరుగుతుంది..

ఏ బొగ్గైనా వాడొచ్చునని మిక్సాలిజిస్టు చెపుతున్నాడు..

మిక్సాలజిస్ట్‌ను మొదటిసారి చూస్తున్నాం..

కృష్ణపట్నం పోర్టు నుంచి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవడానికి ఒక ముసుగు వీరుడిని తయారు చేశారు..

విదేశాల నుంచి దిగుమతి చేయాలన్న ఆలోచనపై విచారణకు సిద్ధం.. కేటీఆర్ రాసిన లేఖ ఆధారంగా విచారణకు సిద్ధం..

సింగరేణిలో జీ9 బొగ్గు లభ్యత 2 మిలియన్ టన్నులు మాత్రమే..

141 టెండర్లు జరిగితే ఒక్కదాంట్లో కూడా సింగరేణి పాల్గొనకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది.. దిగుమతి బొగ్గు కోసం టెండర్లలో పాల్గొనలేదు. 100 శాతం దిగుమతి చేసుకోవాలన్న ఉద్దేశంతో ఎన్జీటీలో కేసు వేయించి స్టే ఇప్పించారు.. మొత్తం 14 మిలియన్ టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితిని తెచ్చారు.. 2024లో ప్రజాభిప్రాయ సేకరణ చేపించి, సింగరేణి బొగ్గును మాత్రమే వాడుతామని తీర్మానం చేయించి ఎన్జీటీలో స్టే ఎత్తివేయించాం.. యాదాద్రిలో ఐదో యూనిట్ ఇంకా పూర్తి కాలేదు.. నైనీ కోల్ నుంచి రోజుకు రెండు, మూడు ర్యాక్‌లు తీసుకొచ్చి యాదాద్రిలో విద్యుత్ ఉత్పత్తిని మొదలుపెట్టాం..

బొగ్గు కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో ఈ రోజు నేను మాట్లాడాను.. దేశీయ బొగ్గునే యాదాద్రిలో వాడటానికి మేం ప్రయత్నాలు చేస్తున్నాం.. డ్రగ్స్, ఫామ్‌హౌస్, స్టార్ హోటళ్లు, 22 ఏ వంటి అంశాల్లో కేటీఆర్ బుకాయించడానికి ప్రయత్నం చేశారు..

అన్నం తినేవాడు ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపించాలి..

అదే ఆసుపత్రిని కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ప్రారంభించారు.. ప్రారంభించినవన్నీ నావే అయితే ప్రపంచంలోనే శ్రీమంతుడిని అవుతాను.. అవినీతిపై చర్చకు ఎప్పుడైనా సిద్ధం.

# వాసవి, సాయినగర్ కాలనీల్లో అభివృద్ధి పనులకు ఊతం!

**- జీవీజ నిధులతో రూ.40 లక్షల సీసీ రోడ్ల పనులు.. ఒకటి ప్రారంభం, మరొకటి శంకుస్థాపన**

**- మరో రూ.3 లక్షలతో ఇంకుడు గుంత/బోరు పనులకు శ్రీకారం.. కొలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): ప్రగతి నగర్ 276వ డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ, సాయినగర్ ఆలయ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి జీవీజ నిధులతో చేపట్టిన పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. కాలనీవాసులకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన పనుల్లో భాగంగా సాయినగర్ ఆలయ ప్రాంతంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. వాసవి కాలనీలో రూ.17 లక్షలతో నిర్మాణం పూర్తయిన సీసీ రోడ్డును ప్రారంభించడంతో పాటు, మరో రూ.13 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.3 లక్షలతో ఇంకుడు గుంత/బోరు సంబంధిత పనులకు శ్రీకారం చుట్టారు.



**కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యం**

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారుల అభివృద్ధితో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతామని చెప్పారు.

**డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు నివాళులు**

అనంతరం భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. దేశ యువతకు స్ఫూర్తిగా నిలిచిన కలాం సేవలను, దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి), మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 277వ డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వాసవి కాలనీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మేడ శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, సురేందర్ యాదవ్, వీరబాబు, లడ్డు, నవీన్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, ఆలేటి శ్రీనివాస్, గజ్జెల కాంతం, కూతురు నిర్మల, మల్లికార్జున్ తదితరులతో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పి. సాంబశివరావు, రమేష్, గూడూరు మురళి, రమేష్ గుప్తా, మహేష్, అమరయ్య, రామరాజు, జగదీష్, వి. నాయేశ్వర్ రావు, భోగేశ్వర్ రావు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లకత్వలో తాగునీటి కష్టాలు

**- ట్రాక్టర్‌ను తొలగించి ఆటోతో చెత్త సేకరణ..**

**- నీటి సరఫరా సక్రమంగా లేక ప్రజల అవస్థలు**

**సమస్యలు పరిష్కరించాలంటూ కమిషనర్‌కు వినతి**

జిన్నారం/ అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర న్యూస్):లి జిన్నారం మున్సిపాలిటీగా మారినా తమ సమస్యలు మాత్రం తీరడం లేదని రాళ్లకత్వ 20వ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు చెత్త సేకరణకు నెలవారీ రుసుము చెల్లించాల్సి వస్తుండగా, మరోవైపు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ యువకులు జిన్నారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.

ట్రాక్టర్ సేవలు పునరుద్ధరించాలి

గతంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌తో చెత్త సేకరణ జరిగేదని, మున్సిపాలిటీ ఏర్పాటైన తర్వాత ట్రాక్టర్‌ను తొలగించి ఆటో ద్వారా చెత్త సేకరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇందుకోసం నెలకు రూ.50 వసూలు చేస్తుండటంతో ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి

వార్డులో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. నీటి కోసం గ్రామంలోని ప్రజలు సరిగా రాక వాటర్ ప్రతి ఇంటికి సరిపోయినంత రావడంలేదని నీటితో చాలా ఇబ్బంది ఉందని ఆ ఇబ్బంది తట్టుకోలేక మోటార్లు పెట్టాల్సి వస్తుందని బాధ వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి సరఫరాలో ఉన్న సమస్యలను గుర్తించి, ప్రజలకు నిరంతరం తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాళ్లకత్వ 20వ వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని గ్రామ యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, ఈరబోయిన గణేష్, శ్రీధర్, శ్రీశైలం, మహేష్, శ్రీకాంత్, రాయిని మహేష్, జింక రాజు, తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్టలో బతుకమ్మ సంబరాల సందడి!

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు మహిళల పిలుపు**

**- మూడు గంటలపాటు ఆటపాటలతో అలరించిన బతుకమ్మ వేడుకలు**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజానాట్యమండలి, భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్‌స్టాప్ వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ బస్తీల నుంచి తరలివచ్చిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రంగురంగుల బతుకమ్మలతో సంప్రదాయబద్ధంగా వేడుకలను జరుపుకున్నారు. సుమారు మూడు గంటలపాటు సాగిన ఈ సంబరాలు ఆటపాటలతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ యూసుఫ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం తదితరులు హాజరయ్యారు.టఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, తరతరాలుగా వస్తున్న ఈ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. మహిళల ఐక్యతను చాటుతూ, తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు హైమావతి, మాధవి, ప్రమీల, వెంకటాచారి, గౌరవాధ్యక్షులు ప్రవీణ్, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జె.లక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహాలక్ష్మి, చంద్రమ్మ, నీలమ్మ, దీపిక పాల్గొన్నారు. అలాగే స్థానిక సీపీఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు రాములు, హరినాథరావు, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు కీర్తి, ప్రవీణ్, సదానందతో పాటు సీపీఐ, మహిళా సమాఖ్య కార్యకర్తలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధిక మూత్రం,నడుము నొప్పి యువతను వేధిస్తున్న జబ్బు

**యూరాలజీ వైద్య నిపుణుడు యశస్వి రెడ్డి**

మంచిర్యాల ( ప్రతినిధి) అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల పట్టణానికి చెందిన యువతకి గత కొన్ని నెలలుగా కడుపులో నొప్పి, మూత్ర ఆశయ బాధతో స్థానిక ఆస్పత్రుల లో చికిత్స పొంది నయం కాకపోవడంతో మలకపేట యశోద ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా రోబోటిక్ శాస్త్ర చికిత్స అనంతరం గురువారం పాత్రికేయుల సమావేశంలో విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా యూరాలజీ వైద్య నిపుణులు యశస్వి రెడ్డి మాట్లాడుతూ మంచిర్యాల పట్టణానికి చెందిన 25 ఏళ్ల యువతి కి కుడి వైపు నడుము నొప్పి,మూత్రం తగ్గిపోవడం,పొత్తికడుపులో నొప్పి,మూత్ర సంబంధిత వ్యాధితో రావడం తో రోబోటిక్ రైట్ సైడ్ ఇంప్లాంటేషన్ నిర్వహించి అరుదైన శాస్త్ర చికిత్స ద్వారా మూడు రోజులలో ఇంటికి పంపించడం జరిగిందన్నారు.శాస్త్ర చికిత్స కంటే రోబోటిక్ సర్జరీ 10 రేట్లు మేలు అని అనుభవజ్ఞులైన వైద్యుల సేవలను పొందుకొని కోతలు కుట్లు లేని శాస్త్ర చికిత్సలను పొందాలన్నారు. ముఖ్యంగా




పురుషులకు ప్రోస్టేట్ ద్వారా,మహిళలకు ఇన్ఫెక్షన్స్ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని మూత్రపిండాలు మహిళలకు గర్భాశయం క్రింది భాగంలో ఉండడం మూలంగా సున్నితమైన చికిత్స అవసరమన్నారు. ఈ యొక్క చికిత్సకు కన్సల్టెంట్ యూరాలజిస్ట్,ఆండ్రాలజిస్ట్, యూరో - ఆంకాలజిస్ట్,రోబోటిక్ రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ తోపాటు అనస్తీసియా వైద్య సేవలు అవసరమని తెలిపారు.

# కోయిలకొండలో అదుపు తప్పి బోల్తా పడిన కంటైనర్



కోయిలకొండ అక్టోంబర్ 15 (విజన్ ఆంధ్ర ):మండల కేంద్రమైన కోయిలకొండ మిషన్ భగీరథ సమీపంలోని మలుపు వద్ద గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఒక కంటైనర్ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాద వివరాలు: ఉదయం జరిగిన ఈ ఘటనలో కంటైనర్ అదుపుతప్పి బోల్తా పడటంతో, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. రక్షణ చర్యలు: వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది క్షతగాత్రుడైన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ శాఖ స్పందన: అదుపుతప్పి బోల్తా పడిన కంటైనర్ సమీపంలోని విద్యుత్ స్తంభాలను ఢీకొనడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీనిపై కరెంటు ఏఈ సత్యం మరియు కాంట్రాక్టర్ ఆసిఫ్ వెంటనే స్పందించి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయించారు.

# ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి

**- ట్రైనీ డిప్యూటీ కలెక్టర్**



బోథ్. అక్టోబరు 15 ( విజన్ ఆంధ్ర ) : ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ రెడ్డి అన్నారు. గురువారం ఆయన బోథ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు బోథ్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. శిక్షణలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి యొక్క విధులు, బాధ్యతలు అలాగే మండలంలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు, వివిజి రాంజీ పథకం అమలు తీరు గురించి స్థానిక ఎంపీడీవో యల్.రమేష్ వద్ద మూడు వారాలపాటు శిక్షణ పొందనున్నారు. మొదటిరోజు ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి, ఎంపీడీవో ఆధ్వర్యంలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బంది, వివిజి రాంజీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల విధులు , బాధ్యతల గురించి తెలుసుకోవడం జరిగింది. అనంతరం బోథ్ గ్రామపంచాయతీని సందర్శించి పాలకవర్గ సభ్యులు ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనుటకు నీటి సమస్యలు భాగంగా తీసుకున్న చర్యలను అభినందిస్తూ, గ్రామ ప్రజలు నీటి వృధాను అరికట్టి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

**- పూల పండుగలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యులు**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో అంబరాన్నంటాయి. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల మహిళలు, ఆర్పీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేస్తూ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణం పూల సోయగాలు, మహిళల సందడితో పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందదాయకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి సాంస్కృతిక వేడుకలు తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు ఉద్యోగుల్లో ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ లక్ష్మయ్య, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

# పండుగ తేదీలపై స్పష్టత 18న సద్దులు, 20న దసరా



జన్నారం, అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) : పండగ తేదీలపై పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ స్పష్టత ఇచ్చారు. జన్నారం మండలంలోని పోన కల్ గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగ తేదీలపై నెలకొన్న సందిగ్ధతకు తెరదీస్తూ గురువారం రోజున సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ కీలక స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేద పం డితులతో చర్చించి గ్రామ పంచాయతీ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను ఈ నెల 18వ తేదీ ఆదివారం రోజున, అదేవిధంగా దసరా పండుగను 20వ తేదీ మంగళవారం రోజున ఘనంగా నిర్వ హించాలని నిర్ణయించినట్లు ఆమె వెల్లడించారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి గొడవలకు తావు లేకుండా, గ్రామ ప్రజలందరూ కలి సికట్టుగా, సంతోషంగా జరుపుకోవాలని పిలుపుని చ్చారు. అదేవిధంగా ప్రజలకు ఏలాంటి ఇబ్బంది లు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె తోపాటు మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఉన్నారు.

# ఆధ్యాత్మిక మార్గంలో యువత నడవాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయంలో అయ్యప్ప సేవ సమితి మాస పూజ అన్న వితరణ జరిగాయి ఈ కార్యక్రమానికి ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భక్తి మార్గం అలవర్చుకోవాలని నేటి యువత సన్మార్గంలో వెళ్లే విధంగా చూడాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు

బుధవారం ఆర్మూర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మాస పూజ అన్న వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి యువత పెడదారి పోకుండా భక్తి భావనతో పాటు సన్మార్గంలో వెళ్లే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు పుట్టి మురళి. మీసాల రవి. కోశాధికారి రాజారెడ్డి నర్సారెడ్డి సహాయ కోశాధికారి షేర్ ఒడ్డన్న గౌరవ అధ్యక్షులు



జనార్ధన్ గౌడ్ పెంట జలంధర్ గంగాధర్ గౌడ్ మీసాల రాజేశ్వర్ జన్నపల్లి రంజిత్ త్యాగ ఉదయ్. నూతల శ్రీనివాస్ యోగేష్. కొటిక విజయ్ నరేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ నరేందర్ డి ఈ భరత్ అయ్యప్ప స్వాములు పాత్రికేయ మిత్రులు తదితర భక్తులు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధికి రూ.12 లక్షలు

**- కుంట అభివృద్ధికి రూ.7 లక్షలు, బోర్‌వెల్‌కు రూ.5 లక్షల కేటాయింపు: మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 విజన్ ఆంధ్ర: సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. కుంట అభివృద్ధి కోసం రూ.7 లక్షలు, బోర్‌వెల్ ఏర్పాటు కోసం రూ.5 లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా స్థానిక మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. తాను కార్పొరేటర్‌గా ఎన్నికైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం బతుకమ్మ కుంటను సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జగన్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ బద్రు, ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోక యాదగిరి, మహేందర్, ప్రకాష్, ప్రభాకర్, కుమారస్వామి, నవీన్, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

